ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ADVERTISING HERE

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNESDAY 27 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 152 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 27 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 152 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి

నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు



## స్థానిక ఎన్నికలపై కసరత్తు

### ఓటర్ల జాబితా విడుదలకు ఈసీ నోటిఫికేషన్

### 28లోపు ముసాయిదా జాబితా ప్రకటన

**హైదరాబాద్,ఆగస్ట్26:**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై



## భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

### నేటి నుంచే అమల్లోకిరానున్న ట్రంప్ ఆదేశాలు

### సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ






వాషింగ్టన్,ఆగస్ట్26:
భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27

## వ్యక్తిగత దాడులే ఆర్‌ఎస్‌ఎస్ విధానం

### గాంధీజీపైనా అదే పని చేశారు: రాహుల్ గాంధీ

### కుట్రతో ఓట్ల చోరీకి పాల్పడుతున్నారు: ప్రియాంకాగాంధీ



బిహార్, ఆగస్టు 26:
వ్యక్తిగత దాడులే ఆర్‌ఎస్ఎస్ విధానమని.. జాతిపిత మహాత్మాగాంధీ పైనా వారు అదే పని చేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మంగళవారం ఆరోపించారు. బిహార్‌లో కాంగ్రెస్ మిత్రపక్షాలైన మహాఘట్‌బంధన్ సభ్యులతో నిర్వహించిన చర్చలో ఈమేరకు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఒక దాబా వద్ద రాహుల్‌గాంధీ ఆర్జేడీకి చెందిన తేజస్వియాదవ్, సీపీఐ ఎంఎల్‌కి చెందిన దీపాంకర్ భట్టాచార్య, మహాత్మాగాంధీ ముని మనవడు తుషార్‌గాంధీ, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేషకుమార్‌లతో కలిసి టీ తాగుతూ కనిపించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. గాంధీజీపై ఆర్‌ఎసఎస్ ఎప్పుడూ అబద్ధాలే ప్రచారం చేసిందన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో వ్యక్తిగత దాడులు చేయడం అధికారికం అయిపోయిందని తుషార్‌గాంధీ అన్నారు. తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. 2014 నుంచే ఈ సంస్కృతి మొదలైందని పేర్కొన్నారు. కాగా బిహార్‌లోని సుపాల్‌లో మంగళవారం జరిగిన ఓటర్ అధికార్ యాత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకాగాంధీ వాద్రా మాట్లాడుతూ..

## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

**తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం**

**వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు**

**గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ**



గాంధీనగర్,ఆగస్ట్26: భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనొ పాల్గొన్నారు. భారత్ స్వాలంబన

## విద్యతోనే పోటీ..!

### 50 ఏళ్ల దృష్టితో విద్యాభివృద్ధికి కృషి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ : ప్రపంచంతో పోటీ పడాలంటే విద్య ద్వారానే సాధ్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ లో ఓ ప్రైవేట్ సంస్థ విద్యారంగంపై రూపొందించిన కాఫీ టేబుల్ ఆవిష్కరణ అనంతరం ఆయన ప్రసంగించారు. రానున్న 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తుందని తెలిపారు. సామాజిక మార్పు వెనుకబాటు తనాన్ని రూపుమాపాలన్న, సమ సమాజ స్థాపనకు విద్య ఒక్కటే మార్గం అని చెప్పారు. ట్రిపుల్ ఐటీ, ఆర్‌ఈసీ, యూనివర్సిటీ ఏర్పాటులతోనే మన తెలుగు వాళ్లు ప్రముఖ కంపెనీలకు సీఈఓల స్థాయికి ఎదిగారని వివరించారు.
సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారాలి..



## మీ పాలన.. మా పాలనపై చర్చకు సిద్ధమా?

### బండి సంజయ్‌కు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

### కేటీఆర్, హరీశ్ ఏనాడైనా ఓయూకి వచ్చారా?: పీసీసీ

హైదరాబాద్, ఆగస్టు 26:
కేంద్రంలో బీజేపీ 12 ఏళ్ల పాలన, రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనపైన కరీంనగర్ నడిబొడ్డున చర్చకు సిద్ధమా? అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ సవాల్ విసిరారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా బండి సంజయ్ ఎన్నిసార్లు పోటీ చేసి ఓటమి పాలయ్యారో ఆయనకు గుర్తు లేదా? అని మంగళవారం



# భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి

**యాదగిరిగుట్ట,ఆగస్ట్26:**

ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపుకుంటాము. గణపతిని పూజించకుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపాకటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్ధలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్పృహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకే వినాయకచతుర్థి రోజు అందరూ ప్రాతఃకాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం

చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషధ గుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిదిరోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢనమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినాయకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహస్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుండుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు; గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు; . ధూమ్ర పర్ణుడు. ఈ పూజా సామాగ్రినంతా సిద్ధం చేసుకొని, మండపాన్ని ఏర్పరచి మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఆవాహన చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. స్వామికి ఇష్టమైన కుడుములు, అపూపములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పాయసం, పానకం, వడపప్పు మొదలైన నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను చదువుకొని, కథాక్షతలని శిరస్సున ధరించి, బ్రాహ్మణులను సత్కరించి, ఆనందంతో అందరు కలసి ప్రసాదాలని స్వీకరించి, గణేశ భజనలతో, కీర్తనలతో, పురాణశ్రవణంతో ఆయన మీదే మనసు లగ్నం చేసి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకుంటాము. వినాయక చవితి సందర్భంగా ఈ పండుగ ప్రాధాన్యతను, వినాయకుని విశిష్టతను ఏటా ఆచరిస్తుంటాం.

**ప్రకృతి ప్రేమే...వినాయక పూజ !**

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల

ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణానాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

# భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన

అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు. భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్‌ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్ధే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

-----

# అక్రమార్జనపై ఉద్యోగుల మక్కువ

## ఎసిబి కేసులకు చిక్కని వారెందరో

## పట్టుబడుతున్నా కానరాని మార్పు



హైదరాబాద్,ఆగస్ట్26: ప్రభుత్వ శాఖల్లో అవినీతి వేళ్లానుకుంది. రెవెన్యూశాఖలో పాసుపుస్తకాలు మొదలుకొని ఇతర అన్ని సేవలకు ఉద్యోగులు, అధికారులు లంచం తీసుకుంటున్నారని ఎంతోమంది బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో తెలంగాణలో దాడులు పెరిగాయి. ఫిర్యాదు రావడమే ఆలస్యం ..ఎసిబి స్పందించి వలపన్నుతోంది. ఎందరో చిక్కుతున్నారు. మరెందరో తప్పించుకుంటున్నారు. ప్రజల పన్నులతో జీతాలు పొందుతున్న ఉద్యోగులు ప్రజలకు పనులు చేసి పెట్టకుండా లంచాలు మేస్తున్నారు. రెరా అధికారి బాలకృష్ణ మొదలు అనేకమంది పట్టుబడ్డారు. నీటిపారుదల శాఖలో తిమింగలాలు పట్టుబడ్డాయి. వందలకోట్లు అప్పనంగా సంపాదించినా నాయకులు, ఉద్యోగులు అక్రమాస్తులపై మక్కువ వదలడంలేదు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా ఎసిబి కేసులు నిత్యం నమోదవుతూనే ఉన్నాయి. రాజకీయ నాయకులు, అధికారులు బినామీల పేరుతో ఆస్తులు కూడగడుతున్నారు. పాలకులు, ఉన్నతాధికారులు ఈ విషయాలను పెద్దగా పట్టించుకోక పోవడం గమనార్హం. రాజకీయ నాయకులు కూడా ఆస్తుల వివరాలు ప్రకటించాల్సి ఉన్నా కొందరు మాత్రమే వెల్లడిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ నాయకులు వారితోపాటు వారి కుటుంబసభ్యుల ఆస్తుల వివరాలు నామినేషన్ సమయంలో అఫిడవిట్‌లో వివరించాల్సి ఉంటుంది. పలు పార్టీల్లో ఉన్న కొందరు

రాజకీయ నేతలు ప్రజాప్రతినిధులు ఎన్నికైన తర్వాత అక్రమార్జనతో కోట్లకు పడుగలెత్తారు. గుత్తేదారుల నుంచి పర్సింటేజీలు మొదలుకొని ప్రభుత్వ, ఆస్తులను ఆక్రమించుకొనే వరకు మరీ అక్రమ సంపాదనకు తెగబడుతున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి రిజిస్ట్రేషన్‌కు మామూళ్లు వసూలు చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇది నిజమని తెలిసినా వారిని ఎవరూ అడ్డుకోవడం లేదు. నిషేధిత ఆస్తులు సైతం అక్రమంగా రిజిస్ట్రేటషన్ చేసి కొందరు కోట్లు సంపాదించిన ఉదంతాలు ఉన్నాయి. ఈ శాఖలో ఉద్యోగుల బదిలీల్లోనూ అక్రమాలకు పాల్పడిన ఉదంతం మనకు తెలిసిందే. నీటిపారుదలశాఖ, రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, నగరపాలకసంస్థ, పురపాలకలు, విద్యుత్‌శాఖ పరిధిలో జరిగే ప్రతి పనుల్లో అధికారులు, ఉన్నతాధికారులు, నేతలకు పర్సెంటీజీలు అందుతాయనేది బహిరంగ రహస్యమే. పోలీసుశాఖ లో నెలసరి మద్యం మామూళ్లు, కేసుల వ్యవహారాల్లో వసూళ్ల దందా మామూలై పోయిందని బాధితులు వాపోతున్నారు. ఇలా ప్రతిశాఖలోనూ అవినీతి, అక్రమాల పలు పంథాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు, ఉన్నతాధికారులు కోట్లకు కోట్లు సంపాదిస్తున్నారు. అక్రమాస్తులు కూడగడితే శిక్ష తప్పదని కోర్టు మరోమారు రుజువు చేసినా అక్రమార్కులు తమ చేతులు తడపనిదే పనులు చేయడం లేదు. మద్య నిషేధ, అబ్కారీశాఖలో కానిస్టేబుళ్లు మొదలు కొని ఉన్నతాధికారుల వరకు నెలసరి మామూళ్లు పుచ్చుకుంటున్నారు. అక్రమార్కులు ఎంతటి వారైనా శిక్ష తప్పదని రుజువు చేస్తున్నా ఉద్యోగుల తీరు మారడం లేదు. ఇకపోతే నాయకులు కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడుతున్నారు. ఇలా అక్రమంగా సంపాదించే ప్రతిఒక్కరూ ఆలోచించాల్సిన తరుణమిది. ఇలా అక్రమాస్తుల కేసుల్లో పట్టుబడిన వారు ప్రతి జిల్లాలోనూ ఉన్నారు. వీరి కేసులు ప్రస్తుతం న్యాయస్థానాల పరిధుల్లో ఉన్నాయి. ప్రసుతం కేసులన్నీ కోర్టు విచారణలో ఉన్నాయి. పలువురు అవినీతి ఉన్నతాధికారుల పైన గతంలోనూ కేసులు నమోదయ్యాయి. అయితే అక్రమాస్తుల సంపాదనకు నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విశ్వరూపం దాలుస్తోందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వశాఖలో ఉద్యోగిగా చేరే వ్యక్తి మొదట తన ఆస్తుల వివరాలు ప్రభుత్వానికి తెలియజేయాలి. లేదంటే ఉద్యోగంలో చేరిన తర్వాత వచ్చే మొదటి జనవరి నెలాఖరులోగా తెలియపరచాల్సి ఉంటుంది. లక్షరూపాయలకు మించి విలువ చేసే బంగారు, వాహనం ఇతర చరాస్తులు కొన్నట్లయితే ఉన్నతాధికారులకు తెలియజేయాలి. స్థిరాస్థి విషయంలో అడుగుస్థలం కొనుగోలు చేసినా తెలియపరిచాల్సిందే. ఇల్లు కట్టుకుంటున్నట్లయితే ముందుగా చెప్పాలి. ఈ నిబంధనలు పాటించకుండా స్థిర,చరాస్థులు కొన్నట్లయితే అక్రమ ఆస్తులుగా పరిగణిస్తారు. అయితే ప్రభుత్వ ఉద్యోగంలో చేరేటప్పుడు ఎవరూ స్థిర, చరాస్తుల వివరాలు ఇవ్వడం లేదు. కొత్తగా సంపాదించిన ఆస్తుల వివరాలు ఏ ఉద్యోగి వెల్లడించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల్లో ఆన్‌లైన్ విధానం అమలు పరచడం ద్వారా అవినీతి తగ్గించే యత్నం చేస్తోంది. అయితే ఎంతవరకు సత్ఫలితం ఇస్తుందో చూడాలి.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

హైదరాబాద్,ఆగస్ట్26: ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని చత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వివరించింది. తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురువనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురువనున్నాయి. కాకినాడ, పోలవరం, ఏలూరులో భారీ వర్షాలు, ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

## వ్యక్తిగత దాడులే ఆర్‌ఎస్‌ఎస్ విధానం

ప్రత్యేక ఓట్ల తనిఖీ ద్వారా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం బిహార్‌లో కుట్రపూరితంగా ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఈమేరకు ఆమె 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## స్థానిక ఎన్నికలపై కసరత్తు




అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

## విద్యతోనే పోటీ..!

మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం అని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ భావించిన తర్వాత స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. పరిశ్రమలకు పనికొచ్చేలా సిలబస్ రూపొందించామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన 100 ఐటీఐ లను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామన్నారు. వివిధ పరిశ్రమల అధిపతులు సూచించిన సిలబస్ ను వాటిలో ప్రవేశపెట్టామని తెలిపారు.

పేదలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లు పెట్టుబడితో అసెంబ్లీ నియోజకవర్గానికి కనీసం ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 104 యంగ్ ఇండియా పాఠశాలల నిర్మాణానికి జీవో జారీ చేశామని, పాఠాలు బోధించే సిబ్బంది కూడా అక్కడే ఉండేలా వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

కోటి ఉమెన్స్ కాలేజీ కి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి రూ.500 కోట్లతో భవన నిర్మాణాలు చేపడుతున్నామని, ఉస్మానియా యూనివర్సిటీలో కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని, బీసీల నియామకం చేశామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు ప్రైవేటు సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ఓట్ చోరీపై ఎందుకు చర్చించలేదు

### ఆధారాలు చూపినా ఎందుకు తిరస్కరించారు

### కార్పొరేటర్ లాగా మాట్లాడుతున్న బండి సంజయ్

### మండిపడ్డ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్26: ఓ కార్పొరేటర్ లా బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఓటు- చోరిపై పార్లమెంట్ లో చర్చకు పట్టుబట్టామని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై చామల కౌంటర్ ఇచ్చారు. ఓటు- చోరీ జరగకపోతే చర్చ ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. బిహార్ లో 65 లక్షల ఓట్లు- తొలగించారని చెప్పారు. చర్చ జరిగితే ఎవరు దొంగ అనేది తెలుస్తుందని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఓటు చోరీ గురించి టీ-పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడితే దానికి సంబంధం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు- చోరీ మీద క్లియర్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. బెంగళూరులో దొంగ ఓట్ల గురించి కూడా చెప్పామని పేర్కొన్నారు. దీనిపైన పార్లమెంట్లో చర్చ చేయాలని పట్టుపట్టామని చెప్పుకొచ్చారు. నిజంగా ఓటు చోరీ జరగకపోతే చర్చ జరపాలి కదా.. ఎందుకు జరపలేదని ఆయన ప్రశ్నించారు. మీరు కూడా హౌస్‌లోనే ఉన్నారు కదా అంటూ బండి సంజయ్‌ని నిలదీశారు. ఒకవైపు చర్చ కోసం తాము పట్టుబడుతుంటే.. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ ద్వారా బిహార్లో 65 లక్షల ఓట్లు- తొలగించారని చామల ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్ రాష్ట్రంలో ఎలాంటి ప్రజా లెక్కలు నిర్వహించకుండా.. మైనారిటీ-,

క్రిస్టియన్ల ఓట్లని తొలగించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బీజేపీకి ఆ ఓట్లు- పడవనే వాటిని తీసేశారని ధ్వజమెత్తారు. చర్చ చేస్తే దొంగలేవరో బయటపడుతుందని.. కనీసం చర్చ కూడా చేయకుండా ఇలాంటి మాటలు మాట్లాడుతారని మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్ ప్రెస్‌మీట్ పెట్టి కేవలం రాజకీయం మాట్లాడిందని ఆరోపించారు. జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఈసీ సమాధానం ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఓటు- చోరీ గురించి చర్చ పెట్టకుండా కరీంనగర్ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం కాంగ్రెస్‌ని ఓడించాలని ఉద్దేశంతోనే న్యూట్రల్ బాడీని కేంద్రం ఆపరేట్ చేస్తోందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలగించిన 65 లక్షల ఓటర్ల లిస్టుని వెబ్సైట్లో పెట్టాలని చామల డిమాండ్ చేశారు.



# గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -26 అక్షరం న్యూస్**
గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారుమంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్బస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్బంగా లిజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ,లి మన పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 32 స్కానింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. గర్బస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్, ఎంహెచ్ఎన్డాక్టర్ బి. వాణిశ్రీ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కే రాజగోపాల్, డెమో వెంకటేశ్వర్లు, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతుల పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### ఆకుల మహేందర్



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 26(అక్షరం న్యూస్)**
ఓదెల మండల కేంద్రంలో మంగళవారం మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ హాజరై మట్టి గణపతులను గ్రామస్తులకు అందించారు ఈ సందర్భంగా పలువు రు మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాల నుండి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని ప్రకృతిని ప్రేమిద్దాం ప్రకృతిని ఆరాధిద్దాం మట్టి గణపతులను పూజిద్దాం అనే నినాదంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో 100 మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేయడంజ జరిగిందని అన్నారు ప్రజలంతా మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రతి ఒక్కరూ మట్టి గణపతులని పూజించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మ చారి మండల అధ్యక్షుడు కొంద్ర వేణు సదాశయ ఫౌండేషన్ మెంబర్స్ క్యాతం మల్లేశంమెర్గు సారంగం క్యాతం వెంకటేశ్వర్లు క్యాతం రాజేంద్రప్రసాద్ మెరుగు మల్లేశం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు వీరిని కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ .. ప్రధాన కార్యదర్శిలింగమూర్తి రామకృష్ణారెడ్డి రమేష్సార్ కేస్ వాసు అభినందించారు

# బీరన్న గుడి చుట్టూ పడారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 26 (అక్షరం న్యూస్)**
మంగళవారంఓదెల మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆరాధ్య దైవం అయిన బీరన్న గుడి చుట్టూ పడారి గోడ నిర్మాణానికి దాదాపు మూడు లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావుకు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం నాయకులతో కలిసి శిలాఫలకా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాయమ్మపల్లి గ్రామంలో కురుమ సోదరులు బీరన్న గుడి నిర్మించుకోవడం జరిగిందని దానికి చుట్టూ పడారి నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని కోరడం జరిగిందని వారి కోరిక మేరకు ఈరోజు పడారి గోడ నిర్మాణ పనుల కోసం శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని త్వరగతిన ఈ పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు

ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు దయ్యాల మల్లయ్య గౌరవ అధ్యక్షులు దయ్యాల రాజయ్య రాజకుమార్ మరియు ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు దయ్యాల సమ్మయ్య తో పాటు మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ పడాల రాజు ఆకుల మహేందర్ అంకం రమేష్ పిట్టల రవికుమార్. సామ శంకర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి బైరి రవి గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మండల యువజన నాయకులు సిరిసిటి రాహుల్ గౌడ్ దేవాదాయక ధర్మకర్తలు కట్కూరి సమ్మిరెడ్డి శ్రీనివాస్ కంకణాల భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ కొమురయ్య తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 26:**
స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ నాయకులు మంగళవారం తహసీల్దార్ ఫణికిషోర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో డీసీసీ బ్యాంకు ఏర్పాటుతో పాటు జూనియర్ కాలేజి ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే గోదావరి జలాలతో చెరువులు నింపాలని, మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కావటి ముత్యాలు, వల్లాల ఉపేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, సాయిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఆకుల రామచంద్రం, ద్యావర రాజు, దామోదర్ రెడ్డి, ఉడుత రంజిత్, తుమ్మలసల్లి సోమేశ్వర్, అఖిల్, కిషన్, బాల్నే బిక్షపతి, కట్ట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను కొలవండి..ప్రకృతిని కాపాడండి..

**ఖమ్మం, ఆగస్టు 26 (అక్షరం న్యూస్) :**
వినాయక నవరాత్రుల సందర్బంగా ప్రతి ఇంట్లో మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఖమ్మంలోని పలువురు ఆధ్యాత్మిక, రాజకీయ ప్రముఖులకు రవిచంద్ర మట్టి విగ్రహాల కిట్లను పంపారు. వాటిని బుర్హాన్ పురంలోని ఆయన క్యాంపు కార్యాలయ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఔత్సహిక యువకులు మోక్ష స్పిర్చువాలిటి పేరుతో రూపొందించిన కిట్లో 9 రకాల పూజా సామాగ్రితో పాటు-మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహం ఉంచారు. ఈ కిట్లను పంచడం ద్వారా ఆధ్యాత్మిక, పర్యావరణ ప్రాధాన్యత తెలిపినట్లు- అవుతుందని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని పెంపోందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ, ఎంపీ కార్యాలయ ఇంచార్జి సయ్యద్ ఇస్మాయిల్, వద్దిరాజు యూత్ నాయకులు సుంకర చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులే మేలు..!

- నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 8వేల మట్టి గణపతులు ఉచితంగా పంపిణీ
- కార్పొరేషన్ పరిధిలో నాలుగు స్టాళ్ళు ఏర్పాటు
- ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసిన మున్సిపల్ అధికారులు

**ఖమ్మం, ఆగస్టు 26 (అక్షరం న్యూస్) :**
ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం వినాయక చవితిని పొల్యూషన్ రహితంగా, ఎకో ఫ్రెండ్లీ వాతావరణంలో జరుపుకోవాలని ప్రత్యేక చర్యలు చేపట్టబడ్డాయి.
ఆగస్టు 25, 26 తేదీలలో నగర వ్యాప్తంగా మొత్తం 8,000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ నీరజ ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించారు.
పౌరుల సౌకర్యం కోసం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాలుగు స్టాళ్లు ఏర్పాటు- చేయబడ్డాయి:
1. ఓల్డ్ బస్టాండ్
2. పటేల్ స్టేడియం
3. కొత్త మున్సిపల్ ఆఫీస్
4. వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్.

అదనంగా, ఖమ్మం నగరంలోని 60 డివిజన్లకు ప్రతీ డివిజన్కి 100 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయడం ద్వారా ప్రతి కుటు-ంబం పర్యావరణహితంగా పండుగ జరుపుకునేలా చర్యలు తీసుకున్నారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా పౌరులు ప్రకృతికి హాని కలగకుండా పవిత్రమైన వాతావరణంలో వినాయక చవితిని జరుపుకోవడానికి అవకాశం కలిగింది. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ తీసుకున్న ఈ నిర్ణయం పర్యావరణ పరిరక్షణలో ఒక మైలురాయిగా నిలవనుంది.





## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),ఆగష్టు 26,అక్షరం న్యూస్.**
వినాయక చవితి సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయములో మట్టి వినాయక విగ్రాహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ టి.రమేష్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించడం వలన పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా, పంచభూతాల ఆరాధన, ప్రకృతితో అనుబంధం, మానసిక ప్రశాంతత వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని, మట్టి విగ్రహం పర్యావరణహితమై, రంగులు, రసాయనాలు లేని, నీటిలో సహజంగా కరిగిపోతున్న కారణంగా నీటి వనరులకు హాని కలిగించదని వివరించారు..ఇది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే కాలుష్యాన్ని నివారిస్తుందని పట్టణ ప్రజలు మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ ఎ.ఈ. రాజ్ కుమార్ ,మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన చికిత తానిపర్తి.

### అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),ఆగష్టు 26,అక్షరం న్యూస్.**



ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్షిప్స్లో అండర్-21 మహిళల విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించడంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. విశ్వవేదికల పైన దేశ పతాకాన్ని రెపరెపలాడిస్తున్నతెలంగాణ బిడ్డ చికిత మరిన్ని ఘన విజయాలు అందుకోవాలని, చికిత భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపైన అద్భుత విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా చికిత ను అభినందించారు. శనివారం కెనడాలోని విన్నిపెగ్లో జరిగిన ఈ టోర్నమెంట్లో ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చికిత నిలిచింది. 20 ఏళ్ల ఈ యువ ఆర్చర్ టోర్నమెంట్ లోఅద్భుతమైన ఫామ్ను ప్రదర్శించి గెలుపు సొంతం చేసుకుంది.

## అంగోత్ శీను పార్థివదేహానికి నివాళులు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 26/అక్షరం న్యూస్ :**
-కేసముద్రం మున్సిపాలిటీ కట్టు కాలువ కు చెందిన అంగోత్ శీను అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించివారి దహన సంస్కారాలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి,బిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు వీరు నాయక్.వారితోపాటు ధనసరి మాజీ సర్పంచ్ పిఎసిఎస్ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి , సట్ల శీను , బానోత్ వెంకన్న నాయక్, అంగోత్ రమేష్, వంగల అశోక్, మరియు తండా వాసులు తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 26:**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని, వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలను కాకుండా, మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ అన్నారు. మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు మంగళవారం విరివిగా మొక్క 11 నాటారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి పర్వ దినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు మట్టి గణపతి ప్రతిమలను తయారు చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, తుమ్మ రవి, సానబోయిన వాసుదేవ్, కట్ట రాజు, మల్లం శ్రీదర్, మోహన్ రావు, దారం శ్రీను, వసంత మాధురి, రుద్రమదేవి, షహనా సుల్తానా, శశికుమారి, లలిత, మాలతి. సౌజన్య ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-మహిళలు నైపుణ్యంతో లాభసాటి వ్యాపారాలను ప్రారంభించాలి
-వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణలు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం
-టేకులపల్లిలోని మహిళ ప్రాంగణంను సందర్శించి, -టైలరింగ్, కంప్యూటర్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ , డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రకియ విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, ఆగస్టు 26 (అక్షరం న్యూస్):**


మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం టేకులపల్లి లోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు.మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ -టైలరింగ్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, -టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీ-పీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీ-చింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్ లను పరిశీలించారు.గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగంలో వినూత్న పద్దతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు- అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు- పెరుగుతుందని అన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటు-న్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, -టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు.వ్యవసాయ రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, సంవత్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలు దొరకడం లేదని, వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతూందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు. ప్రస్తుతం డ్రోన్ ద్వారా మందులు పిచ్చికారీ చేయడానికి ఎకరానికి 500 రూపాయల వసూలు చేస్తే మన జిల్లాలో సంవత్సరానికి 150 కోట్ల వరకు గరిష్టంగా వ్యాపార అవకాశాలు అందుబాటు-లో ఉన్నాయని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు- ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు.నానో యూరియా వాడకం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని, రాబోయే రోజుల్లో డ్రోన్ వినియోగం పెరుగుతుందని అన్నారు. టీ-వి, సెల్ ఫోన్ లాగా డ్రోన్ కూడా రాబోయే రోజుల్లో సర్వ సాధారణం అవుతుందని అన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్యత్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.వ్యాపార రంగంలో లాభార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని, కస్టమర్లలో నమ్మకం కలిగించాలని, వ్యాపారం చేసే సమయంలో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని, ఆ దిశగా మన నైపుణ్యతను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, సిబ్బంది సరస్వతి, స్పందన, మల్లిక, విజయ్ కుమార్, సుధీర్, సుకన్య, మౌనిక, లాలయ్య, జయ, శారద, అనిత, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సావాలకు పటిష్టమైన బందోబస్త్..

-చోరీ కేసుల ఛేదనలో పురోగతి..
ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం మత్తులో వాహనాలు నడిపితే కేసులు నమోదు
-పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్‌దత్





**ఖమ్మం, ఆగస్టు 26 (అక్షరం న్యూస్):**

వినాయక నవరాత్రి ఉత్సావాల సందర్భంగా ప్రజా భద్రతతో పాటు- ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా అధికారులందరు సమష్టిగా కృషిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అదేశించారు. పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్‌లో మంగళవారం జరిగిన నేర సమీక్ష సమావేశంలో
పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...గణ?శ్ విగ్రహాల ప్రతిష్ఠాపన మొదలునిమజ్జనోత్సవం వరకు ఎక్కడ కూడా చిన్న పొరపాటు-కు తావు లేకుండా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా ఉత్సవాల్లో భక్తులకు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలకగకుండా విధిగా మండపాలను సందర్శించి నియమ నిబంధనలు పాటించేలా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించడానికి సన్నద్ధమై ఉండాలని అన్నారు. విజుబుల్ పోలీసింగ్ కు తగిన ప్రాధాన్యతను ఇవ్వడంతో రాత్రివేళ్లలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని అన్నారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై డివిజన్ స్థాయి అధికారులు విధిగా సమీక్షించాలని , ఛార్జ్ షీట్లను సకాలంలో దాఖలు చేయడం అలవారుచుకోవాలని పోలీసు అధికారలకు సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో నేరాల రేటు- విశ్లేషణ, శిక్ష విధించే రేట్లను పెంచడం వంటి విషయాలపై అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మహిళలపై, చిన్నారులపై జరిగే నేరాలు, మాదకద్రవ్యాల రవాణాను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ప్రధాన చోరీ కేసుల దర్యాప్తులో పురోగతి, మహిళలు, పిల్లలపై జరిగిన నేరాలు, వ్యవస్థీకృత నేర ముఠాలు మరియు మాదకద్రవ్యాల సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.రహదారుల్లో ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్‌తో పాటు- మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులను నమోదు చేసి న్యాయస్థానంలో శిక్షలు పడేలా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు,ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహేమన్, రఘు, సాంబరాజు, మహేష్, సర్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలు, అబార్షన్లు, లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

- ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. కళావతిభాయి

**ఖమ్మం, ఆగస్టు 26 (అక్షరం న్యూస్):**

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రిలో ఎవరైనా భ్రూణ హత్యలు అబార్షన్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే వారిపై ప్రభుత్వ నిబంధన ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఇన్చార్జ్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి కళవతి బాయి అన్నారు. మంగళవారం స్థానిక డి.ఎం.హెచ్.ఓ. చాంబర్‌లో పి.సి.పి.ఎన్.డి.టి. ఆక్ట్ జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కన్వీనర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి కమిటీ- సభ్యులను వుద్దేశించి మాట్లాడుతూ...సేవ్ గర్ల్ చైల్డ్ అంటే పుట్టిన బాలికలను రక్షించడం మాత్రమే కాదు ప్రతీ గర్భిణీ స్త్రీ స్వేచ్ఛగా, స్వతంత్రంగా ప్రసవం అయ్యేలా అన్ని జాగ్రత్తలు తీసుకుందామని, ముఖ్యంగా ఆడపిల్ల స్వేచ్ఛగా పుట్టాలి, గౌరవంగా పెరగాలి, జ్ఞానంతో ఎదగాలి,ఆడపిల్లలేని సమాజం ఊహించలేమని, ఆడపిల్లలే జాతికి, సృష్టికి మూలకారకులు అని, జిల్లాలో అందరం కలిసి పుట్టబోయే ఆడపిల్లల శాతం తగ్గకుండా సీరియస్ గా మానిటరింగ్ చేయాలనీ సూచించారు. బృణహత్యలు, అబార్షన్లు, లింగ నిర్ధారణ చేస్తున్న వ్యక్తులు సంస్థలు, ఫెసిలిటీ-స్ పై గట్టి నిఘా పెట్టాలని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎం., అంగన్వాడీ టీ-చర్లు, ఆశ కార్యకర్తలకు గర్భస్థ పూర్వ,గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల చట్టంపై పూర్తి స్థాయిలో శిక్షణ నిచ్చి అవగాహన కల్పించి అబార్షన్లు, బృణహత్యలు జరగకుండా కట్టడి చేద్దామని అన్నారు. ఈ విషయంపై ప్రతీ నెల మనం చేసిన కార్యక్రమాలపై సమీక్ష చేసుకుందామని అదేవిధంగా డి.పి.ఆర్.వో. ప్రత్యేక చొరవ తీసుకొని సేవ్ గర్ల్ చైల్డ్ , బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాలపై మానవీయ కథనాలను విలేకరులతో రాయించాలని అన్నారు. అబార్షన్లు,బృణహత్యలు లకు వ్యతిరేఖంగా విలేకరులు కలం ఝులిపించాలని కోరారు. ఆడపిల్లను రక్షించడానికి కొందరు మంచివారు గర్భిణీ స్త్రీకి ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత సహాయం అందిస్తున్నవారికి, ఆడపిల్ల పుట్టడానికి చేయూతనిస్తున్న వారిని అభినందించాలని, ఆడపిల్ల ఉంటేనే సమాజం మానవత్వంతో వుంటు-ందని జిల్లా వైద్యం ఆరోగ్యాశాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.

లింగ ఆధారిత వివక్ష, బాలిక శిశుహత్యలు వంటి సామాజిక సమస్యలను అరికట్టి, బాలికల విద్య, ఆరోగ్యం మరియు సమానత్వాన్ని ప్రోత్సహించే అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, బేటీ బచావో, బేటీ పడావో వంటి కార్యక్రమాల ద్వారా బాలికల సాధికారతకు కృషి చేద్దామని డి.డబ్ల్యూ.ఓ. కే. రాం గోపాల్ రెడ్డి తెలిపారు.

బాలికలు పుట్టడానికి ముందేవివక్షను ఎదుర్కొంటు-న్నారని, వారికి పుట్టే, జీవించే, పెరిగే హక్కులు అందరితో పాటు- సమాన హక్కులున్నాయని, స్కానింగ్ సెంటర్లపై, అబార్షన్లు చేస్తున్నా వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని , గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల చట్టం (ప్రొహిబిషన్ ఆఫ్ సెక్స్ సెలెక్షన్ ) చట్టాన్ని అతిక్రమిస్తే చట్టం ప్రకారమే సెంటర్లను సీజ్ చేస్తామని ఎం.సి.హెచ్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. చందు నాయక్ తెలిపారు.డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ పిడియాట్రిక్స్ డా. బి. బాబురత్నాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. వెంకటరమణ, డి.పి.ఆర్.వో. గౌస్, డి.సి.పి.వో. విష్ణువందన, డెమో సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ డైరెక్టర్ కే. శ్రీనివాస్ రావ్, జాగ్రతి స్వచ్ఛంద సేవా సంస్థ కుముదిని, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డి.ఎం.సి. సయ్యద్ సమీనా, హెల్త్ సూపర్వైజర్ నర్సయ్య, డి.ఈ.వో. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇండోర్ పర్యటనలో నేర్చుకున్న అభివృద్ధి విధానాలను ఖమ్మంలో అమలు చేస్తాం

- నగర మేయర్ పునుకొల్లు నీరజ




**ఖమ్మం, ఆగస్టు 26 (అక్షరం న్యూస్):**

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు ఇండోర్ స్టడీ టూర్‌పై మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉపమేయర్ ఫాతిమా జోహార నిర్వహించారు.ఇండోర్ నగరానికి చేసిన స్టడీ టూర్‌లో అనేక విలువైన అనుభవాలను సొంతం చేసుకున్నాము. ఇండోర్ నగరం వరుసగా దేశంలోనే శుభ్రమైన నగరంగా అవార్డులు పొందింది. ఆ విజయానికి కారణం వారి క్రమశిక్షణ, పారిశుద్ధంపై ప్రజల్లో పెంచిన అవగాహన, ఆధునిక సాంకేతికతను వినియోగించి తీసుకున్న చర్యలు,అక్కడ మేము గమనించిన ముఖ్యమైన అంశాలు,
వ్యర్థాలను వేరు చేయడం ప్రతి ఇంటి దగ్గర నుండి ఖచ్చితంగా అమలు చేయడం ,రీసైక్లింగ్ ద్వారా వ్యర్థాలను వనరులుగా మలచడం,ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి శుభ్రతను ఒక ఉద్యమంగా తీర్చిదిద్దడం,గ్రీన్ ఎనర్జీ వినియోగం, సాంకేతిక పద్ధతులను.వెహికల్ ట్రాకింగ్ కంట్రోల్ రూమ్ వినియోగించడంఇవి అన్నీ మన ఖమ్మం నగరానికి కూడా చాలా అవసరమైనవి. అందుకే, ఖమ్మం కార్పొరేషన్ ఈ అనుభవాలను ఇక్కడ అమలు చేసే దిశగా త్వరలోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభిస్తున్నాము. త్వరలో మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎన్జీవోస్ కూడా ముందుకు వస్తే వారి భాగస్వామ్యం తో ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపడతాము.
మన ఖమ్మం ప్రజల సహకారం ఉంటే, ఖచ్చితంగా మన నగరాన్ని ఇండోర్ మాదిరిగా శుభ్రతలో పచ్చదనంలో, స్మార్ట్ సిటీ- అభివృద్ధిలో ముందంజలో నిలపగలమని నమ్మకం ఉందన్నారు. రేపు వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ
మట్టి విగ్రహాలని ఆరాదించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ సమావేశంలో వారితోపాటు- 49, 3వ డివిజన్ల కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మలీదు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది పోస్ట్‌లు భర్తీ చేయాలి

- సీపీఎం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్




**ఖమ్మం, ఆగస్టు 26 (అక్షరం న్యూస్):**

వర్షాకాలంలో విష జ్వరాలు రావడంతో ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ పేషెంట్ లతో నిండింది అని, కానీ సరియైన వైద్య సదుపాయాలు లేక పేషెంట్‌లు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు అని, వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రులు దృష్టి సారించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మంగళవారం ఆసుపత్రి సూపరిం-టె-ండెంట్ నరేందర్‌కు సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ- ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ మాట్లాడుతూ మూడు రాష్ట్రాల నుంచి పేషెంట్‌లు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి వస్తారని కానీ హాస్పిటల్‌లో తగిన వైద్య సదుపాయాలు లేవు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఖాళీగా పెద్ద సంఖ్యలో వివిధ విభాగాల వారీగా డాక్టర్లు పోస్ట్‌లు, సిబ్బంది పోస్ట్‌లు ఖాళీగా వున్నాయి అని, వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న పేషెంట్ లకు అనుగుణంగా బెడ్స్ సంఖ్య పెంచాలని కోరారు. పేదలకు ఉపయోగంగా వుంటు-న్న హార్ట్ వైద్య సేవలు నిరంతరం ఆటంకంగా వున్నాయి అని ఆరోపించారు. పర్మనెంట్ హార్ట్ డాక్టర్ ను నియమించాలి అని డిమాండ్ చేశారు. మోకాళ్ళ ఆపరేషన్‌లకు కూడా వివిధ సాంకేతిక పరికరాలు లేకపోవడంతో కేవలం అడపాదడపా మాత్రమే మోకాళ్ళ ఆపరేషన్ లు జరుగుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. సీటి స్కాన్, ఈసీజీ తదితర -టె-స్ట్ లు కూడా సరిగ్గా జరగటం లేదు అని పేర్కొన్నారు. పేద పేషెంట్ లు బయటకు వెళ్లి ప్రయివేటు- హాస్పిటల్‌లో -టె-స్ట్‌లు చేసుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. నెఫ్రాలజీ, యూరలజీ, తదితర -టె-స్ట్ లు కూడా ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి. విష్ణు, బోడపట్ల సుదర్శన్, ఎస్.కె. నాగులు మీరా, ఎస్.కె. చిన్న హుస్సేన్, సుభాష్, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలన దేశానికి ప్రమాదకరం

- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, ఆగస్టు 26 (అక్షరం న్యూస్):**

మోదీ పాలన దేశానికి ప్రమాదకరమని, ప్రపంచ పటంలో దేశ ప్రతిష్టను మోడీ దెబ్బతీస్తున్నాడు అని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ- కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగరంలోని సుందరయ్య భవన్ నందు జరిగిన ఖమ్మం డివిజన్ కమిటీ- సమావేశం పార్టీ జిల్లా కమిటీ- సభ్యులు దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల పాలనలో ఆర్థిక రంగంలో సంస్కరణలను వేగవంతం చేశారని, ముఖ్యంగా రైల్వే, రక్షణ, విద్య, వైద్య, బీమా రంగంలో విదేశీ పెట్టు-బడులను ఆహ్వానించారని ఆరోపించారు. కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను ప్రభుత్వం కాలరాసిందన్నారు. బీజేపీ మతతత్వాన్ని కార్పొరేట్ శక్తులు కూడా సమర్థిస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. మైనారిటీ-లపై బీజేపీ దాడి చేస్తుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మైనారిటీ-లపై దాడులు చేస్తూ, పౌరసత్వం నిరూపించుకోవాలని చెబుతున్నారు అని ఆరోపించారు. దేశాన్ని విచ్చిన్నం చేయాలని బీజేపీ ప్రయత్నం చూస్తున్నదన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావాలని చూస్తుందని, మనవాద సిద్ధాంతాలు అమలు చేస్తారన్నారు. వారి సిద్ధాంతం ప్రకారం దేశంలో ఇతర మతాలను రెండవ తరగతి పౌరులుగా గుర్తిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్త కులగణనను వ్యతిరేకిస్తుంది. కానీ కులగణనకు, రిజర్వేషన్లకు అనుకూలంగా రాష్ట్రంలో బిజెపి నాయకులు డబుల్ డ్రామాలు ఆడుతున్నారు అని విమర్శించారు. బిజెపి మంత్రులు ద్వంద్వ వైఖరితో మాట్లాడుతుండతున్నారన్నారు. దేశంలో ప్రభుత్వ రంగాలను పూర్తిగా అంబానీ, అదానీ లకు తాకట్టు-పెడుతున్నారు అని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, ఎం.ఎ. జబ్బర్, ఎస్.కె. మీరా సాహిబ్, ఎస్. నవీన్‌రెడ్డి, భుక్యా శ్రీనువాసరావు, బోడపట్ల సుదర్శన్, ఎస్.కె. నాగులు మీరా, పి నాగసులోచన తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ఉపాధికు భరోసాగా టామ్ కామ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**టామ్ కామ్ పై విద్యార్థులు సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి**

**విదేశీ ఉపాధి అవకాశాల పట్ల ఆసక్తి గల వారికి అయ్యే ఖర్చులో 20% జిల్లా నుంచి సబ్సిడీ**

**టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 26 అక్షరం న్యూస్**

విదేశీ ఉపాధి కు భరోసా గా టామ్ కామ్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి టామ్ కామ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా విదేశాలలో సరైన ఉపాధి అవకాశాలు మన యువతకు అందించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ విదేశీ నియామక దారులతో అనుసంధానం చేసి అవసరమైన డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్ శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా అందే ఉపాధి అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యం, విద్యార్హతలు , అందే ఆదాయం, అక్కడ వసతి ఇతర వివరాలు సంపూర్ణంగా విద్యార్థులు తెలుసుకోవాలని, తమకు ఉన్న ప్రతి సందేహాన్ని ట్రైనర్ల నుంచి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (14-16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ (32.76- 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ- ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( -6-10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.దేశీ ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకునేందుకు ఆసక్తి గల యువతీ యువకులు తమ రెస్యూమ్ ను టామ్ కామ్ సంస్థ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. విదేశాలలో ఉపాధి పొందేందుకు ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్, శిక్షణ కోసం అవసరమయ్యే ఖర్చులో 20 శాతం వరకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం నుంచి సబ్సిడీగా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. టామ్ కామ్ సంస్థ అందించే వివిధ కోర్సులు ఉపాధి అవకాశాలపై యువత సంపూర్ణ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అనంతరం పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు టామ్ కామ్ సంస్థ అందించే విదేశీ ఉద్యోగ అవకాశాలు తదితర అంశాల పై ట్రైయినర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టామ్‌కామ్ మేనేజర్ శ్రీమతి ఎస్. షబ్నా, జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),ఆగస్టు 26,అక్షరం న్యూస్.**

హైదరాబాద్ నగరం లోని కూకట్ పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది శ్రీకాంత్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని. సంబంధిత వ్యక్తుల పై వెంటనే కేసు నమోదు చేసి చర్య తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వము వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పకడ్బందీగా రూపొందించి న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు పబ్బతి లక్ష్మీకాంత్ రెడ్డి, ఆవుల లక్ష్మీరాజం, ఆలూరి శ్రీనివాసరావు, మాదూరి ఆంజనేయులు, నల్లవెల్లి రాజయ్య , పడాల శ్రీరాములు తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## మెమోరాండం' అందజేసిన బీజేపీ నాయకులు



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),ఆగస్టు 26,అక్షరం న్యూస్.

స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని మంగళవారం రోజు భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు మెమోరాండం అందచేశారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు మాట్లాడుతూ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులకి కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకి, వారి అనుచరులకు కేటాయించి అర్హులైన వారికీ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పాలక వర్గాలు లేక గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యతో పాటు పారిశుధ్య సమస్యలున్నాయని,గుంతలలో వర్షపు నీరు నిలవడం వల్ల దోమలు కుట్టి ప్రజలు డెంగ్యూ మలేరియా టైఫాడ్, లాంటి రోగాల బారినపడే ఆస్కారముందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, కామని రాజేంద్రప్రసాద్,లంక శంకర్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, వేగోళం సదయ్య, వేగోళపు శ్రీనివాస్, మల్కా భాగ్యలక్ష్మి, పాసేడ్ల రాజు, శేఖర్ మాస్టర్,పెరక రమేష్, దొంగల శ్రీనివాస్ రెడ్డి, చిట్టవేణి సదయ్య, గుడ్ల వెంకటేష్, బుసరపు సంపత్, పల్లె తిరుపతి,నారగొని సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన తరుణ్ నాయక్.



**ూబిఅర్ఎస్ ను మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చే లక్ష్యంతో సోషల్ మీడియా లో పని చేయాలి కేటీఆర్**

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 26/అక్షరం న్యూస్ :-**

ఈ దిశగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ని హైదరాబాద్ లో కేసముద్రం యువజన నాయకులు వాంకుడొత్ తరుణ్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ సమాజ ఆకాంక్షల మేరకు బీఆర్ఎస్ సోషల్ మీడియా మొదట్నుంచి తన శక్తి కొద్దీ పనిచేస్తూనే ఉంది. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియాకు కార్యకర్తలకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరెయ్యాలి.బీఆర్ఎస్ సత్తా చాటాలి ప్రభుత్వం మీద ప్రజలకు పీకల దాకా కోపం ఉంది.ఈ వ్యతిరేకతను సరిగ్గా వాడుకుంటే బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుంది.యువకులు ముందుకొచ్చి కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించగలిగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు వస్తాయి అన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.అదేవిధంగా తరుణ్ నాయక్ కుతన అనుభవాలను,విలువైన సూచనలను తెలియజేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే యువతకు ఎల్లప్పుడూ తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించి గెలిపించే విధంగా చూడాలని తరుణ్ నాయక్ కేటీఆర్ గారిని కోరారు.

## ఎన్టీపీసీ అణుశక్తి రంగంలోకి ప్రవేశం- సెప్టెంబర్లో బన్స్వారా ప్రాజెక్ట్ శంకుస్థాపన

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ప్రభుత్వ రంగ విద్యుత్ దిగ్గజ సంస్థ ఎన్టీపీసీ తొలిసారిగా అణుశక్తి రంగంలోకి అడుగుపెట్టనుంది. రాజస్థాన్‌లోని బన్స్వారా వద్ద 2,800 మెగావాట్ల అణు విద్యుత్ ప్రాజెక్టు సెప్టెంబర్ నెలలో శంకుస్థాపన చేయడానికి ఎన్ టి పి సి సిద్ధంగా ఉంది. ప్రాజెక్ట్‌ను అణుశక్తి విద్యుత్ సంస్థ (అస్విని) ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో ఎన్టీపీసీకి 49 శాతం వాటా, మిగిలిన వాటా భారత అణు విద్యుత్ కార్పొరేషన్ (ఎన్‌పీసీఐఎల్) కు చెందుతుంది. ప్రాజెక్ట్‌లో నాలుగు 700 మెగావాట్ల ఒత్తిడిగల భారీ నీటి రియాక్టర్లు ఏర్పాటు చేయనున్నారు. మొదటి యూనిట్ 2031 నాటికి పూర్తి కాగా, మొత్తం ప్రాజెక్ట్ 2036 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుంది."భారతదేశం 2047 నాటికి 30 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యం సాధించాలన్న లక్ష్యంతో ఎన్టీపీసీ దూకుడుగా ముందుకు వెళ్తోంది. తక్కువ ఉద్గారాలతో స్థిరమైన విద్యుత్‌ను అందించడంలో అణుశక్తి కీలకపాత్ర పోషిస్తుంది" అని ఎన్టీపీసీ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గుర్దీప్ సింగ్ పేర్కొన్నారు.భవిష్యత్ ప్రాజెక్టుల కోసం ఎన్టీపీసీ టాటా ఇంజినీరింగ్ సలహాదారులు, ఎల్ అండ్ టీ, ఫ్రాన్స్‌కు చెందిన ఈ డిఎఫ్, రష్యా రోసాటమ్, అమెరికా హెూల్టెక్ వంటి అంతర్జాతీయ భాగస్వాములతో సంప్రదింపులు కొనసాగిస్తోంది.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 8,800 మెగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యం అందుబాటులో ఉండగా, 6,600 మెగావాట్లు నిర్మాణ దశలో, 7,000 మెగావాట్లు ప్రణాళికలో ఉన్నాయి.

## రేపు జిల్లా స్థాయి సీనియర్స్ యోగాసన సెలక్షన్లు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలోని జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ఈనెల 28న ఉదయం 10:30 గంటలకు జిల్లా స్థాయి సీనియర్స్ యోగాసన సెలక్షన్లు జరగనున్నాయి.

ఈ పోటీల్లో పాల్గొనగల వయో వర్గాలను నిర్వాహకులు ప్రకటించారు. అవి క్రింది విధంగా ఉన్నాయి:

18 నుండి 21 సంవత్సరాలు
21 నుండి 25 సంవత్సరాలు
25 నుండి 30 సంవత్సరాలు
30 నుండి 35 సంవత్సరాలు
35 నుండి 45 సంవత్సరాలు
45 సంవత్సరాలు పైబడిన మహిళలు మరియు పురుషులు

అదేవిధంగా రెఫరీల ఎంపికలు కూడా జరగనున్నాయి. వీటిలో 30 సంవత్సరాల లోపు, 30 సంవత్సరాల పైబడిన వర్గాల నుండి అభ్యర్థులను ఎంపిక చేస్తారు.పాల్గొనేవారు తప్పనిసరిగా తమ జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డులతో రేపు ఉదయం 10 గంటలకు హాజరుకావలసిందిగా విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ ఏ. విజయ్ కుమార్ (: 9849218365) ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.



## రైతులకు యూరియా తిప్పలు

**టిఆర్ఎస్ పాలనలో రైతులకు యూరియా కొరత లేదు -బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ రైతు నేస్తం అయ్యిండు -ుముందు చూపుగా ఇతర రాష్ట్రాల నుంచి యూరియా తెప్పించిండు - రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు మాటలే మాయే సర్కారు దిష్టిబొమ్మ దగ్ధం నిరసన**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 26 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుకోరు కంటి చందర్ ఆధ్వర్యంలో మంగళవారంపార్టీ అనుబంధ సంఘాల నాయకులు రైతులు రామగుండం పట్టణం అయోధ్య నగర్ లో గల ప్రాథమిక సహకార సంఘంబ్రాంచి కార్యాలయం ముందురాష్ట్ర సర్కారు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపిన అనంతరం మాట్లారుతెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ పాలనలోరైతులు ఏనాడు కూడాయూరియా కోసం రోడ్డుపైకి సహకార సంఘాల కార్యాలయాల ముందు లైన్లు కట్టలేదని మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ఆరోపించారుఇతర రాష్ట్రాల నుంచి ముందు చూపుగా యూరియా తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచిన రైతు బిడ్డ కెసిఆర్ అని ఆయన గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు రైతులకు అన్ని సంక్షేమ పథకాలతో పాటు ఎలాంటి రోడ్డుపాట్లు రానివ్వమని చెప్పిన కాంగ్రెస్ సర్కారు సీఎం రేవంత్ రెడ్డి రైతులు యూరియా కోసం రోజుల తరబడి ఇబ్బంది పడుతూ ఉంటే శోధ్యం చూస్తున్నాడనిఆరోపించారు రాజీవ్ గాంధీని దేశ ప్రధానిగా చేస్తామని పొగడటం తప్ప రైతుల బాధలు పట్టించుకోకుండా యూరియా కొరత నివారించడం లేదని అసలు ఆలోచించడమే చేయడం లేదని ఇది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పాలన రైతు వ్యతిరేక పాలన అంటూ మాజీ ఎమ్మెల్యే చందర్ మండిపడ్డారు ఇక కేంద్రం సర్కారు సింధూర ఆపరేషన్ పాకిస్తాన్ యుద్ధం ఫలితంగా యూరియా తర్వాత వచ్చిందని పబ్బం గడుపుకుంటూ ఉందనిఒకడు రాజీవ్ గాంధీ ప్రధాని మరొకడు ఆపరేషన్ సింధూర ఇది కాంగ్రెస్ బిజెపిల రైతు వ్యతిరేక రాగాలని మాజీ ఎమ్మెల్యే చందర్ ఆరోపించారువేసిన పంటలకు యూరియా కొరతతో రైతులు గ్రామాలకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను బిజెపి నాయకులను నిలదీస్తున్నారనిరైతుల వ్యతిరేకతను చవిచూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చందర్ అన్నారువెంటనే యుద్ధ ప్రతిపాదికనరైతులకు కావలసిన యూరియా నిలువలను చేయని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలను చేస్తామని అన్నారు గ్రామాలకు వచ్చే బిజెపి కాంగ్రెస్ నేతలను ప్రజా ప్రతినిధులను యూరియా కొరతపై ప్రజలు రైతులు నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే చందర్ కోరారుద.



# ఎయిడ్స్ నియంత్రణపై విద్యార్థులకు 5కే రన్ పోటీలు




**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 26 అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు యూత్ ఫెస్ట్ మంగళవారం రోజు పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డిగ్రీ కళాశాల స్థాయి విద్యార్థులకు మారాథోన్ -2025, 5కే రన్ పోటీ నిర్వహించడం జరిగింది ఇట్టి పోటీలో 30 మంది పాల్గొనగా గాయత్రి డిగ్రీ కళాశాల నుండి మొదటి విజేత1. గజ్జల అనిల్ రెండవ విజేత 2.తోటపల్లి భాస్కర్ లు నిలిచారు. ఇట్టి కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె రవీందర్, ఎన్ఎస్ఎస్ పిఓ, యంఎ సమద్, ఐసీటీసీ కౌన్సిలర్ జి .శంకర్, మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దాం

:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లిలోని తెనుగువాడ ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి ఆగష్టు 26 అక్షరం న్యూస్**
మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని తెనుగువాడ ఎంపీ.పీ.ఎస్. పాఠశాలనులి సందర్శించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతుల గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలిం తరగతి గదులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. న మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. పాఠశాలలోని విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని, ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ కోరారు. పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి జిల్లా ప్రజలకు కలెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఏ.ఈ.సతీష్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న క్రైస్తవులు పుస్తక ఆవిష్కరణ




**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 26 అక్షరం న్యూస్**
మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో క్రైస్తవ మైనార్టీలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ పాల్గొని , పల్లె శాంతిరాజ్ రచించిన "భారతదేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న క్రైస్తవులు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. భారతదేశ సత్య చరిత్ర ఆధారితంగా.. స్వాతంత్ర ఉద్యమంలో అన్ని మతాల ప్రజలు పాల్గొన్నారని రచయిత శాంతిరాజ్ పేర్కొన్నారు. అయితే నేడు కొందరు సోషల్ మీడియా వేదికగా క్రైస్తవులను దేశద్రోహులుగా చిత్రీకరించే, పోస్టు పెడుతున్న నేపథ్యంలో.. ఈ పుస్తకం రాయాల్సి వచ్చిందని అన్నారు. క్రైస్తవుడైన కాళీ చరణ్ బెనర్జీ, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాడని, అందులో భాగంగా పత్రికను నెలకొల్పి, బ్రిటిష్ పాలనలో అన్యాయానికి గురవుతున్న దేశ ప్రజల బానిస బతుకులను కన్నులకు కట్టినట్లు చూపుతు.. ప్రజలు స్వాతంత్ర సమరంలో పాల్గొనడానికి చైతన్యాన్ని తీసుకుని వచ్చిన వాడని తెలిపాడు. క్రైస్తవరాలైన రాజకుమారి అమృత్ కౌర్ గాంధీజీ బాటలో నడుస్తూ.. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న తెలియజేశాడు. స్వాతంత్రం వచ్చిన తరువాత.. మొట్టమొదటి మహిళ ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేస్తుందని తెలిపాడు. టైటాన్స్ జి, గాంధీతోపాటు దండి యాత్రలో పాల్గొన్నాడని పేర్కొన్నాడు. అంకమ్మ చర్య బ్రిటిష్ పాలన నిరసిస్తూ.. ఉద్యోగాన్ని వదిలి స్వాతంత్ర సమరంలో పాల్గొన్నదని తెలిపాడు. నాటి క్రైస్తవ నాయకులు కొందరు స్వతంత్ర సమరంలో భాగంగా జైలు జీవితాన్ని అనుభవించిన సంఘటనలు ఉన్నాయని చరిత్ర ఆధారితంగా తెలియజేశారు. దేశ స్వతంత్ర సమరంలో అన్ని మతాల ప్రజలతో పాటు క్రైస్తవులు కూడా పాల్గొన్నారని, ఈ సత్యాన్ని గుర్తించాలని కోరారు. క్రైస్తవులుదేశ ద్రోహులు కారని,దేశ ప్రేమికులని తెలిపాడు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రముఖ క్రైస్తవ నాయకులు, పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో పని చేయాలి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో ప్రజలు, బాధితులు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ మంగళవారం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఏవిదంగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ లలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన తోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ , బసంత్ నగర్ ఎస్.ఐ స్వామి పాల్గొన్నారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

విద్యార్థులకు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పిలుపు



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 26 అక్షరం న్యూస్**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల తయారీ, ప్రదర్శన మరియు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీ విధానాన్ని తెలియపరిచినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు విద్యార్థులు స్వయంగా చేతులతో మట్టి వినాయకులను తయారుచేసి, ఆ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పిఓపి విగ్రహాల కంటే మట్టి విగ్రహాలు నీటిలో త్వరగా కరిగి ప్రకృతిని కలుషితం చేయవు నదులు చెరువులు జలాశయాలలో జీవించే చేపలు జలజీవులపై హానికరమైన ప్రభావం ఉండదు కరెస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ వినాయక చవితి విశిష్టతను వివరిస్తూ వినాయక చవితి అనేది మన ఆరంభ దేవుడైన శ్రీ వినాయకుని పుట్టిన రోజు ఆయన్ని విఘ్ననాశకుడు బుద్ధి ప్రదాత, మరియు శుభ కార్యాల ప్రారంభ కర్తగా భావిస్తారు ఈ పండుగ ద్వారా పిల్లలలో సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక విలువలు పెంపొందించబడతాయన్నారు. వినాయకుని రూపం సృష్టిని సహనం విజ్ఞానం మరియు వినయాన్ని ప్రతిబింబిస్తుంది ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష క్రియాత్మక విజ్ఞానం సృజనాత్మకత కళా ప్రావీణ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయాల పరిరక్షణ గురించిన అవగాహన కలిగించబడింది ఈ వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణాన్ని కాపాడుతూ సంప్రదాయాలకు కట్టుబడి జరుపుకుందాం అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పిల్లలు ఉత్సాహంగా మట్టి వినాయక విగ్రహాల తయారీలో పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థుల పోషకులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులు వద్దు మట్టి గణపతులే ముద్దు అనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ

:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పట్టణంలో డార్క్ ఏరియా(చీకటి ప్రదేశం) లేకుండా పటిష్ట చర్యలు

పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

2 నెలల కాలంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలి

పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి ఆగష్టు 26 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలో ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో 30 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు జిల్లా కేంద్రంలో త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు పై నల్ల నీరు వృధాగా వదిలే వారికి నీటి కనెక్షన్ తీసివేయాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి పట్టణంలో డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. రోడ్డుపై ఓపెన్ ట్రాన్స్ఫార్మర్ ఉండకుండా చూడాలని, థర్డ్ వైర్ సమస్య విద్యుత్ శాఖ తో సమన్వయం చేసుకుంటూ నివారించాలని అన్నారు.ప్రతి రోజు 100% ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని, రెండు నెలల్లో పూర్తి స్థాయిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బహిరంగంగా రోడ్డు పై చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. కాలువలలో, మెయిన్ రోడ్డు, బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి రోజు పట్టణంలో ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని, వినాయక మండపాల సమీపంలో పరిశుభ్రత పాటించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, ఏ.ఈ.సతీష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

విఘ్నేశ్వర నవరాత్రులలో అందరూ మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం

ఘ్నేశ్వరుని కృప మన అందరిపై ఉందాలి

పెద్దపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ సంతోషం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 26 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద పెద్దపల్లి మునిపాలిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర నవరాత్రుల సందర్భంగా మట్టి గణపతులు మున్సిపల్ కమిషనర్ మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు పంపిణీ చేశారు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఘ్నేశ్వర నవరాత్రులలో మట్టి గణపతిని ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అన్నారు పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు పెద్దపల్లి పట్టణంలో జరుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అందరికీ వివరించారు. పెద్దపల్లి పట్టణంలోని కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ ప్రతిష్టాత్మకంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలి కోరారు అభివృద్ధి విషయంలో రాజి పడేది లేదని తెలిపారు గణపతి నవరాత్రుల విషయంలో ఎలాంటి అవాంఛ సంఘటనలు మరియు ఎలాంటి అల్లర్లు లేకుండా శాంతి యుతంగా అందరూ నవరాత్రులు జరుపుకోవాలని ప్రజలను కోరారు అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు జెండా చౌరస్తా నుండి చిరు వ్యాపారులను కలుస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ సుభాష్ చౌరస్తా వరకు కలియ తిరిగారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మున్సిపల్ ఎఈ,వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ఆర్. పిలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి,

## మండల వ్యాప్తంగా ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలి,

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు, అక్షరం న్యూస్/ఆగస్టు 26:**
భారతీయ జనతా పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సారపాక గ్రామంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేసి సంబంధిత మండల అధికారులకు వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుశ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు విచ్చేసి ప్రసంగించారు,నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ బూర్గంపాడు మండలం నుంచి సీతారామ ప్రాజెక్టు ద్వారా కాలువ వెళ్తుంది కానీ ఒక్క ఎకరానికి కూడా నీళ్లు అందడం లేదుకావున సంబంధిత అధికారులు ముఖ్యమంత్రి గారికి సంబంధించిన మంత్రి గారికి తెలియజేసి మండల వ్యాప్తంగా సాగు నీరు అందే విధంగా చూడాలని గిరిజన మరియు గిరిజనేతర పోడు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వాలిఅన్ని అర్హతలు ఉన్నప్పటికీ మండల వ్యాప్తంగా చాలామంది పేర్లు ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో లేవు కావున వెంటనే వారి పేర్లను ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో చేర్చాలి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నియమించిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా కాకుండా గ్రామ సభల ద్వారా అర్హులను ఎంపిక చేయాలి ఎన్నికల సమయంలోకాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళకు ప్రతినెల 2500 అదేవిధంగా వృద్ధులుకు 4000 వికలాంగులు కు 6000 రూపాయలు పింఛను ఇస్తామని హామీ ఇచ్చిందికానీ ఆ హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదు వెంటనే హామీలను అమలు చేయాలి మండల వ్యాప్తంగా ఇప్పటికి మంజూరైన బిటి రోడ్లను వెంటనే పూర్తి చేయాలి జాతీయ రహదారి మీద నిత్యము పలు ప్రమాదాలు జరుగుతున్నాయి ముఖ్యంగా సారపాక గ్రామ పరిధిలోబిపి స్కూల్ వద్ద నుంచి సారపాక బ్రిడ్జి వరకు ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు తెలియజేసితగు జాగ్రత్త



తీసుకోవాలి అదేవిధంగా మండలం వ్యాప్తంగా డెంగ్యూ టైఫాయిడ్ జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున వెంటనే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాలి గ్రామాల్లో సైడ్ కాలవలు నిర్మాణం చేపట్టాలి మురికి నీరు నిల్వకుండా చేయాలి అంగనవాడి స్కూల్స్కు ప్రభుత్వం నూతన బిల్డింగులు ఏర్పాటు చేయాలి ప్రభుత్వ అధికారులు గోదావరి నది ముంపు ప్రాంత ప్రజలకు రైతులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలి వాళ్లని ఆదుకోవాలి అని తెలంగాణ ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గుగులోత్ బాలు నాయక్ బిజ్జం శ్రీనివాస్ రెడ్డి ఏనుగు వెంకట రెడ్డి ,బి ఎం ఎస్ వైవెంకటేశ్వర రావు దుప్పటి సురేష్ ,చల్లకోటి సురేష్, నున్నా సురేష్,కేసాగని శ్రీనివాస్




గౌడ్,నూతక్కి నరేష్, కోడెబోయిన రవి పటేల్,రహీమ్ అంగోత్ సంతోష్,మైనార్టీ సోదరీమణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమం చేసి మండల అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది...

# రైతాంగానికి పంటలకు సరిపడా యూరియా ఎరువులు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం.

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్



**మహబూబాబాద్ /కేసముద్రం ఆగస్టు 26/అక్షరం న్యూస్ :**
–రైతాంగానికి యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేసముద్రం తాసిల్దార్ కు రైతు సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం,ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి కొట్టం అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన రోజు నుండి నాటి వరకు పంటలకు అవసరమే యూరియా దొరకక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం మాకేం సంబంధం లేనట్టుగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోటానికే పరిమితమయ్యారు తప్ప యూరియాను అందించడంలో పరిష్కారం మార్గాన్ని చూపటంలో విఫలమయ్యారే తప్ప రైతాంగానికి చేసేది ఏమీ లేదని అన్నారు ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులు,యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఇనుగుర్తి సంయుక్త మండలాల ఎస్ డి ఎల్ సి నాయకులు బట్టు నాగేశ్వరరావు, వాంకుడు హథిరాం, బొమ్మగాని వెంకన్న, నూకల లింగస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అంబటి నాగమల్లు, ఐఎఫ్టియు నాయకులు బెజ్జంకి బ్రహ్మచారి, బండి రాజు, సిహెచ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ తెరిస్సా జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్టు 26/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో మంగళవారం మదర్ తెరిసా జన్మదినాన్ని పురస్కరించుకొని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మదర్ తెరిసా ప్రపంచానికి త్యాగం, సేవ,కరుణకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. పేదలు, అనాథలు, నిరాధారుల సేవలో ఆమె చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, విద్యార్థులు మదర్ తెరిసా జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్టు 26/అక్షరం న్యూస్ :**
–ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి నంబికిషోర్ కి మెమోరండం ఇవ్వనైనది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు డయాలసిస్ చేయించుకోవడానికి దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి పోవడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పాటైనందున స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వలన కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వ్యాధిగ్రస్తుల బాధలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మరియు వైద్యశాఖ అధికారులు చొరవ చూపి డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా ప్రజలకు నిరంతరం వైద్యం అందించేందుకు 24 గంటల ఆసుపత్రి మంజూరైనందున నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్, ఎస్కే ఇమామ్, జూకంటి రవి పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి రూ 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం

### వయసు చిన్నది అయినా మనసు పెద్దది బాదావత్ పవన్ కళ్యాణ్



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 26/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఎస్టి కాలనీ సబ్ స్టేషన్ తండ సురేష్ నగర్ కాలనీ నివాసులైన గత కొన్ని నెలల క్రితం మరణించిన నిరుపేద కుటుంబం అయిన ఆది యాకయ్య వారి సతీమణి ఆది శ్రీలత ఆమె అంగవైకల్యం (మూగ మరియు చెవిటి) కావున ఆ కుటుంబంలో తన కుమారులు ఇద్దరు కుటుంబ భారాన్ని మోయలేక తన కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బపల్లి కృష్ణ ని సంప్రదించగా వారు వెళ్లి బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు అడిగిన వెంటనే నీరు పేద కుటుంబానికి సుమారు 15 వేల రూపాయలు ఇంటి నిర్మాణానికి సరిపడా రేకులు మరియు పైపులు ఉబ్బపల్లి కృష్ణ ఆధ్వర్యంలోకొనివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాలనీవాసులు మరియు తండా పెద్దమనుషులు ఆ కుటుంబ సభ్యులు మరియు ఆ కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# కల్వల మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే.

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 26/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్, కళాశాలలో ఘనంగా ప్రెస్సెస్ డే ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇంటర్మీడియట్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు,సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ పరిమి నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ చక్కటి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. అనంతరం ఉపాధ్యా యులు విద్యార్థులు డాన్సులు పాటలతో మారుమోగించారు. ఈర్యక్రమంలోఉపాధ్యాయుల వీరబాబు, యాకయ్య,కృష్ణ,శ్రీదేవి శ్వేత,ప్రవళిక, అరుణ, పార్థసారధి, ఫిజికల్ డైరెక్టర్ లలిత, నర్సయ్య, సోమయ్య ,రమేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.




# లబ్ధిదారులకు రేషన్ కార్డు పంపిణీ చేస్తున్న మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.



**మహబూబాబాద్/కేసముద్రం/ఆగస్టు 26/అక్షరం న్యూస్:-**
కల్వల గ్రామపంచాయతీ కార్యాలయం లో కేసముద్రం మండల మార్కెట్ కమిటి చైర్మన్ గంటా సంజీవ రెడ్డి చేతుల మీదిగా కొత్త రేషన్ కార్డులు పంపిని కార్యక్రమము జరిగింది. ఈయొక్క కార్యక్రమము లో లబ్ధిదారులు,పంచాయతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి,గ్రామ బిల్ కలెక్టర్ కందిపాటి నాగరాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి శ్రీనివాస్, పెరుమాండ్ల ఎల్లగౌడ్, కొమ్మాల జయేందర్,పెదగోని రవి ,దినేష్,యుగేందర్,మరియు గ్రామ రేషన్ డీలర్లు రాజయ్య, ఉప్పలమ్మ, రమేష్ మరియు ముఖ్య నాయకులు పాల్గున్నారు.

# ప్రతి యొక్క రైతుకు యూరియా బస్తా పంపిణీ.



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 26/కేసముద్రం :-**
పిఎసిఎస్ కేసముద్రం సొసైటీ కేసముద్రం పాయింట్ కు 222 బస్తాలు, యూరియా వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ, ప్రాథమిక సంఘం ఆధ్వర్యంలో కేసముద్రం, మహబూబాద్ పట్నం, కోరుకొండపల్లి, కేసముద్రం ,మరియు పరిసర గ్రామ రైతులకు పట్టాదార్ పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి రైతుకు ఒక బస్తా చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క పంపిణి కార్యక్రమానికి మహబూబాబాద్ డివిజన్ సహాయ సంచాలకులు, ఏ. శ్రీనివాస రావు,డిస్ట్రిక్ట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ( డిపిఆర్ఓ), తనిఖీ చేసి, పరిశీలించి,రైతులకు పలు సలహాలు,సూచనలు చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ నానో యూరియా వివిధ పంటలలో పై పాటుగా పిచికారీ చేయడం అలవాటు చేసుకోవాలని,ఇది కూడా గుళికల యూరియా లాగ పని చేస్తుందని, యూరియా కోసం ఎవరు అధైర్య పడకూడదని వారు సూచించారు. మండలానికి, విడతల వారీగా యూరియా వస్తుందని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య వ్యవసాయ శాఖ అధికారులు,కేసముద్రం స్టేషన్ హౌస్ ఆఫీసర్,ఆయా క్లస్టర్ ల వ్యవసాయ విస్తరణ అధికారులు, పిఎసిఎస్ సీఈఓ లు,పోలీస్ శాఖ సిబ్బంది,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



# గుడ్‌న్యూస్



దేశంలో బంగారం, వెండి ప్రియులకు గుడ్ న్యూస్2025) వచ్చేసింది. పెళ్లిళ్ల సీజన్ వేళ పసిడి కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి ఇది మంచి అవకాశమని చెప్పవచ్చు. ఎందుకంటే గత 24 గంటల్లో భారీగా పెరిగిన ధరలు మళ్లీ తగ్గిపోయాయి. ఈ క్రమంలో ఎంతకు చేరుకున్నాయనే విషయాలను ఇక్కడ చూద్దాం.దేశంలో పసిడి ప్రియులకు మళ్లీ ఊరట లభించిందని చెప్పవచ్చు. ఎందుకంటే నేడు (మే 21, 2025) ఉదయం నాటికి వీటి ధరలు మళ్లీ తగ్గుముఖం (%+శీశ్రీస తీఖ్వం్‌శీఝు మీఝు 21ర్‌% 2025) పట్టాయి. ఈ క్రమంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 6.30 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 510 తగ్గిపోయి రూ.95,010 స్థాయికి చేరుకోగా, 22 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 87,090కు చేరుకుంది.

ఇదే సమయంలో ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 95,160గా ఉండగా, 22 క్యారెట్ పసిడి ధర రూ. 87,240గా ఉంది. ఇక చెన్నై, ముంబై, కోల్‌కతా, కేరళ, పూణేలో 24 క్యారెట్ పుత్తడి ధర 10 గ్రాములకు రూ.95,010గా ఉండగా, 22 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 87,090 స్థాయికి చేరుకుంది. ఈరోజు వెండి రేట్లు.ఇదే సమయంలో వెండి ధరలు కూడా భారీగా తగ్గిపోయాయి. ఈ క్రమంలో మే 21, 2025న ఉదయం ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1200 తగ్గిపోయి రూ.96,900 స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, వరంగల్, విజయవాడ, తిరుపతిలో కేజీ వెండి ధర రూ.1100 తగ్గి రూ.1,07,900కు చేరుకుంది. మరోవైపు చెన్నై, కేరళ, భోపాల్ వంటి ప్రాంతాల్లో కూడా వెండి రేట్లు రూ.1,07,900 స్థాయికి చేరుకున్నాయి. దీంతోపాటు నోయిడా, నాసిక్, మైసూర్, సూరత్, నాగ్ పూర్, పాట్నా, జైపూర్, ముంబై వంటి ప్రాంతాల్లో కేజీ వెండి ధర రూ. 96,900గా కలదు.

బంగారం, వెండి ధరల తగ్గుదలకు గల కారణాలు

అంతర్జాతీ మార్కెట్ ప్రభావం: అమెరికా డాలర్ బలపడడం, ఆసియా మార్కెట్లలో డిమాండ్ తగ్గడం వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి

భారతదేశంలో డిమాండ్ తగ్గడం: వివాహాలు, పండుగలు తగ్గడం వల్ల బంగారం డిమాండ్ తగ్గడం

ప్రభుత్వ విధానాలు: స్వర్ణ దిగుమతులపై విధించిన పన్నులు, టాక్సులు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి

భవిష్యత్తులో ఎలా: గత 10 రోజులలో బంగారం ధరలు సుమారు రూ.5,600 తగ్గాయి. భవిష్యత్తులో, గ్లోబల్ మార్కెట్ పరిస్థితులు, డాలర్ మారకం, భారతదేశంలో డిమాండ్ వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి. ఈ ధరలు గ్లోబల్ మార్కెట్ ట్రెండ్స్, డాలర్ మారకం, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులు, భారతదేశంలో బంగారం డిమాండ్ వంటి అంశాల ఆధారంగా ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి.

# బిజినెస్

## వరుస నష్టాలకు బ్రేక్ ..

### 400 పాయింట్లకు పైగా లాభపడిన సెన్సెక్స్




వరుసగా మూడు రోజులుగా నష్టపోతున్న స్టాక్ మార్కెట్ బుధవారం లాభాల బాటలో సాగింది. ఫార్మా, రియాల్టీ షేర్లు లాభాల బాటలో సాగడం దేశీయ సూచీలకు కలిసివచ్చింది. అలాగే ఆటో, బ్యాంక్, ఎఫ్ఎమ్‌సీజీ రంగాలు కూడా లాభపడ్డాయి. అయితే విదేశీ మదుపర్ల అమ్మకాలు తగ్గకపోవడం కాస్త ఆందోళన కలిగిస్తోంది. దీంతో ఓ దశలో భారీగా లాభపడిన మంగళవారం ముగింపు (81, 186)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 150 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింతగా లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో 800 పాయింట్లకు పైగా లాభపడి 82, 021 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలయ్యాయి. దీంతో సెన్సెక్స్ కిందకు దిగి వచ్చింది. చివరకు 410 పాయింట్ల లాభంతో 81, 596 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 129 పాయింట్ల లాభంతో 24, 813 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో భారత్ ఎలక్ట్రానిక్స్, సీమన్స్, సోలార్ ఇండస్ట్రీస్, పీబీ ఫిన్‌టెక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. డిక్సన్ టెక్నాలజీస్, ఆదిత్య బిర్లా ఫేషన్స్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఇండస్ ఇండ్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 436 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 197 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.64గా ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## పసుపు, నిమ్మరసం మిశ్రమం.. మన శరీరానికి ప్రకృతి అందించిన దివ్యౌషధం..



పసుపు, నిమ్మకాయ.. ఇవి మన వంటింట్లో ఉండే పదార్థాలే. తరచూ మనం వీటిని పలు రకాలుగా ఉపయోగిస్తుంటాం. పసుపును నిత్యం వంటల్లో వేస్తుంటారు. నిమ్మరసాన్ని చాలా వరకు ఆహారాల తయారీతోపాటు పానీయాల తయారీలోనూ ఉపయోగిస్తుంటారు. వేసవి కాలంలో సహజంగానే నిమ్మరసాన్ని ఎక్కువగా సేవిస్తుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం ఈ రెండు పదార్థాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. కానీ వీటిని కలిపి తీసుకుంటేనే అధిక ప్రయోజనం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు, నిమ్మరసాన్ని కలిపి తీసుకోవడం వల్ల అనేక పోషకాలు లభించడంతోపాటు అనారోగ్య సమస్యలు కూడా తగ్గుతాయని, ఈ మిశ్రమంతో పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని వారు చెబుతున్నారు.వాపులు, నొప్పులకు.. పసుపులో కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అందువల్ల వాపులను సైతం ఇది తగ్గిస్తుంది. అయితే ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే వాపులను మరింత సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు. దీంతోపాటు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ లేదా గౌట్ వంటి సమస్యలు ఉన్నవారికి ఈ రెండింటి మిశ్రమం దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఆయా సమస్యల నుంచి బయట పడేందుకు సహాయం చేస్తుంది. పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని తీసుకుంటే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షించుకోవచ్చు. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. లివర్ ఆరోగ్యానికి.. పసుపు, నిమ్మరసం మిశ్రమం జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు వెళ్లేలా చేస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. లివర్‌లో ఉన్న కొవ్వు కరిగిపోతుంది. ఈ రెండింటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఈ మిశ్రమం రోగ నిరోధక వ్యవస్థను మరింత దృఢంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని తీసుకుంటే మ్యాజిక్ బుల్లెట్‌లా పనిచేస్తుంది. ఇది మెటబాలిజంను పెంచుతుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరిగేలా చేస్తుంది. దీంతో బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారికి ఈ మిశ్రమం ఔషధంలా పనిచేస్తుంది.డయాబెటిస్‌కు.. పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనంలో తేలింది. డయాబెటిస్ వ్యాధి ఉన్నవారికి కూడా ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని మన శరీరంపై బాహ్యంగా కూడా ప్రయోగించవచ్చు. దీన్ని ఫేస్ ప్యాక్ గా కూడా వాడవచ్చు. ఇలా చేస్తుంటే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. ముఖం యవ్వనంగా కనిపిస్తుంది. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే చర్మ సమస్యలు సైతం తగ్గిపోతాయి. గజ్జి, తామర, దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇక పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాల్సి ఉంటుంది. అవసరం అనుకుంటే అందులో కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఇలా ఈ మిశ్రమం మనకు అద్భుతాలను అందిస్తుంది.

## నోట్లో పుండ్లు ఏర్పడి ఇబ్బందిగా ఉందా.. ఈ చిట్కాలను పాటించండి..

చాలా మందికి నోట్లో అప్పుడప్పుడు చిన్నపాటి పుండ్లు ఏర్పడుతుంటాయి. వీటినే వేడి గుల్లలు లేదా పొక్కులు, మౌత్ అల్సర్ అని కూడా పిలుస్తారు. శరీరంలో వేడి ఎక్కువగా ఉన్నా, వేడిని కలిగించే ఆహారాలను అధికంగా తిన్నా, కారం, మసాలాలను తీసుకున్నా, పలు రకాల మెడిసిన్ల వల్ల కూడా ఇలా జరుగుతుంది. సాధారణంగా నోట్లో పుండ్లు వాటంతట అవే తగ్గిపోతాయి. అందుకు వారం నుంచి రెండు వారాల వరకు సమయం పడుతుంది. అయితే నొప్పి, వాపు, మంట నుంచి ఉపశమనం పొందాలంటే పలు చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. దీంతో పుండ్లు కూడా త్వరగా మానిపోతాయి. ఇక ఆ చిట్కాలు ఏమిటంటే.. తేనె.. ఉప్పు నీళ్లలో సహజసిద్ధమైన యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల నోట్లో ఉప్పు నీళ్లను పోసి పుక్కిలిస్తుంటే వాపులు, పుండ్లు తగ్గిపోతాయి. నోట్లో పుండ్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. అర టీస్పూన్ లేదా ఒక టీస్పూన్ ఉప్పును ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని నోట్లో పోసుకుని 30 నుంచి 60 సెకన్ల పాటు బాగా పుక్కిలించాలి. తరువాత ఉమ్మేయాలి. ఇలా గ్లాసులో ఉన్న నీళ్లు అన్నీ అయిపోయే వరకు 2-3 సార్లు పుక్కిలిస్తుండాలి. దీంతో నోట్లోని పుండ్లు త్వరగా మానిపోతాయి. తేనెలో సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి పుండ్లను తగ్గించడంలో సహాయం చేస్తాయి. కొద్దిగా తేనెను తీసుకుని నేరుగా పుండ్లపై రాయాలి. రోజులో వీలున్నన్ని సార్లు ఇలా చేస్తుంటే ఫలితం ఉంటుంది.

కొబ్బరినూనె.. కొబ్బరినూనెలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఒక కాటన్ బాల్ లేదా వేలి సహాయంలో నోట్లో పుండు ఉన్న చోట కాస్త కొబ్బరినూనెను రాయాలి. లేదా వీలుంటే ఆయిల్ పుల్లింగ్ కూడా చేయవచ్చు. రాత్రి పూట ఇలా చేస్తుంటే మంచి ఫలితం ఉంటుంది. పుండ్లు త్వరగా మానిపోతాయి. పసుపులో కర్‌క్యుమిన్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ సెప్టిక్ సమ్మేళనంగా పనిచేస్తుంది. పుండ్లు త్వరగా మానిపోయేలా చేస్తుంది. కొద్దిగా పసుపును తీసుకుని అందులో కొన్ని చుక్కల నీళ్లను వేసి కలిపి మెత్తని పేస్టులా మార్చాలి. దీన్ని నోట్లో పుండ్లు ఉన్న చోట రాయాలి. 20 నిమిషాలు అయ్యాక పుక్కిలించేయాలి. రోజుకు 3 సార్లు ఇలా చేస్తుంటే నోట్లోని పుండ్లు మానిపోతాయి.కలబంద గుజ్జు.. కలబంద గుజ్జును రాయడం వల్ల కూడా నోట్లోని పుండ్లను తగ్గించుకోవచ్చు. కలబందలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గాయాలు, పుండ్లను త్వరగా తగ్గిస్తాయి. కొద్దిగా కలబంద గుజ్జును తీసుకుని నేరుగా పుండ్లపై రాయాలి. కాసేపు అయ్యాక ఉమ్మేయాలి. ఇలా రోజులో మీకు వీలైనన్ని సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. పుండ్లు త్వరగా మానిపోతాయి. బేకింగ్ సోడా, నీరు మిశ్రమం నోట్లో ఉండే ఆమ్లాలను తొలగిస్తుంది. దీంతో నొప్పి, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒక టీస్పూన్ బేకింగ్ సోడాలో కాస్త నీరు కలిపి పేస్టులా చేయాలి. దీన్ని రాస్తుంటే నోట్లోని పుండ్లు తగ్గిపోతాయి. ఇలా పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తూ నోట్లోని పుండ్లను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు.



## గణేష్ నవరాత్రుల ఉత్సవముల శాంతి కమిటీ సమావేశం





చొప్పదండి / కరీంనగర్, ఆగస్టు 26 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండల కేంద్రంలో,గ్రామాలలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ నవరాత్రుల్లో భాగంగా ఎటువంటి ప్రమాదాలు,ఆవాంచనీయ సంఘటనలు, తప్పిదాలు, శాంతిభద్రతల కు భంగం కలగకుండా చొప్పదండి మండల పోలీసు శాఖ , రెవెన్యూ విభాగం, ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్, అగ్నిమాపక శాఖ , మండల పంచాయతీ రాజ్ శాఖ ,విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం రోజు చొప్పదండి పట్టణం లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో గణపతి ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం, సమన్వయ సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశం లో వివిధ శాఖల అధికారులు,మాట్లాడుతూ తీయవలసిన జాగ్రత్తలు,పాటించవలసిన నియమాల గురించి తేలిపారు.అలాగే గణేష్ నవరాత్రుల సందర్భంగా కల్పించాల్సిన సౌకార్యాల గురించి గణేష్ ఉత్సవ నిర్వాహకుల ద్వార సలహలు, సుచనలు అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల విషయం లో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు,ప్రమదాలు జరగకుండా చొప్పదండి ఎస్ఐ నరేష్‌రెడ్డి గణపతి ఉత్సవ నిర్వాహకులకు సూచనలు ,సలహాలు ఇచ్చారు.వాటిలో గణపతి విగ్రహాలను తరలించేటప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తు వెల్లలని లేకుంటే ప్రమాదాలు జరుగుతాయని,మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు ద్వీపాల ద్వారా లేదా షార్ట్ సర్క్యూట్ ద్వారా జరగకుండా చూసుకోవాలన్నారు.ఒకవేళ జరిగితే మంటలను అదుపు చేయ్యటానికి అందుబాటులో కావాల్సిన పరికరాలు ఉంచుకోవాలన్నారు. సోషల్ మీడియా లో వచ్చే పుకార్లను నమ్మొద్దన్నారు. గణపతి ఉత్సవ నిర్వాహకులకు మండపాల వద్ద రాత్రి సమయాల్లో పడుకోవాలన్నారు తద్వారా మండపాల వద్ద రక్షణ ఉంటుందనీ,నవరాత్రుల ఉత్సవాలను సోదరభావంతో ఇతరులకు ఇబ్బంధి కలగకుండా జరుపుకోవలని ఎస్.ఐ. నరేష్ రెడ్డి తేలిపారు.

## కాట్నపెల్లిలో మట్టి గణపతులను పంపిణీ




చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 26 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మన్ గన్ను రాజు ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొని మట్టి గణపతులను గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ఉపయోగించడం మంచి పరిణామమని, రాబోవు కాలంలో నియోజకవర్గంలో అన్ని చోట్లా వినాయక చవితికి మట్టి విగ్రహాలను ఉపయోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహనా



చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 26 (అక్షరం న్యూస్)

మంగళవారం రోజున చొప్పదండిలో నానో యూరియా వాడడం పైన రైతులకు అవగాహన కలిపించారు. రైతులు నానో యూరియా న్యాప్ సాక్ స్ప్రయర్ తో 15 లీటర్ ట్యాంక్ కి 50 నుండి 75 మిల్లి లీటర్ నానో యూరియా ఒక ఎకరాకు సరిపోతుందని,పవర్ స్ప్రయర్ కి 20 నుండి 25 లీటర్ ట్యాంక్ కి 75 నుండి 100 మిల్లి లీటర్ నానో యూరియా స్ప్రయింగ్ కి ఎకరాకు సరిపోవుతుందని,డ్రోన్ ద్వారా స్ప్రే చేసినచో 10 లీటర్ స్ప్రే ట్యాంక్ కి 250 నుండి 50 మిల్లి లీటర్ ఒక ఎకరాకు సరిపోతుందని చొప్పదండి వ్యవసాయ అధికారులు తెలిపారు.

# సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ పొలిటికల్ సైన్స్‌లో సీటు సాధించిన ఆదివాసి ఆణిముత్యం కాక నాగలక్ష్మీ...

**డిగ్రీ ఫైనల్ ఇయర్ చివరి సెమిస్టర్ ఎగ్జామినేషన్స్ మధ్యలో రోడ్డు యాక్సిడెంట్లో తండ్రి కాక కృష్ణ మరణం అయినప్పటికీ కూడా అదే రోజు అంత్యక్రియలు పూర్తి చేసి మరుసటి రోజు ఉదయం ఎగ్జామ్స్ కొరకు ప్రయాణం.**

**గంగదేవి గుప్ప మారుమూల గ్రామంనుండి సెంట్రల్ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో సీటు సాధించిన తొలి విద్యార్థినీ కాక నాగలక్ష్మి.**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 26 /అక్షరంన్యూస్: గంగదేవిగుప్ప గ్రామం పాల్వంచ మండలం కి చెందిన కోయ తెగ అమ్మాయి కాక నాగలక్ష్మి ఈమె తండ్రి కాక కృష్ణ వ్యవసాయ కూలీ తల్లి కాక పద్మ వీరి మొదటి సంతానం నాగలక్ష్మి. తండ్రికి చదువు లేకపోతే పదవ తరగతి వరకు చదివిన తల్లి పద్మ ప్రోత్సాహంతో చిన్నతనం నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివి భద్రాచలం ఐటిడిఎ ద్వారా నడపబడుతున్న గురుకులాలలోని ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేసి అదేవిధంగా కొత్తగూడెంలో ఉన్నటువంటి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ (మహిళలు )డిగ్రీ కాలేజీ లో బి ఏ హెచ్ యి పి లో డిగ్రీను పూర్తి చేసిన కాకా నాగలక్ష్మి డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షలు రాస్తున్న తరుణంలో వారి నాన్నగారికి రోడ్డు యాక్సిడెంట్ జరిగి ప్రాణాపాయ స్థితిలో ఉన్న అమ్మాయి చదువుకి ఇబ్బంది కలుగకూడదని తల్లి పద్మ నిర్ణయం తీసుకొని చివరిదాక తండ్రి మృతి చెందిన విషయం చెప్పకుండా ఎప్పటికప్పుడు డిగ్రీ గురుకులం యాజమాన్యంతో మాటలాడి అదే రోజు తండ్రి అంత్యక్రియలు నిర్వహించి ఉదయాన్నే పరీక్షకుహాజరై గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకుల సూచనలు సలహాతో పరీక్షలకు హాజరై డిస్టింక్షన్ లో డిగ్రీ ఉత్తీర్ణత అవటం జరిగినది.

జాతీయస్థాయి యూనివర్సిటీలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయడం కోసం నిర్వహిస్తున్నటువంటి సెంట్రల్ యూనివర్సిటీస్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ విత్ ది నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వార నిర్వహించే పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి సెంట్రల్ యూనివర్సిటీ అనంతపూర్ లో ఎంఏ పొలిటికల్ సైన్స్ విభాగంలో ఈరోజు జాయిన్ అవ్వడం జరిగినది. కాక నాగలక్ష్మి గంగదేవి గుప్ప గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకొని ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు శ్రీ సరస్వతి శిశు విద్యా మందిర్ పాల్వంచలోను మరియు పదవ తరగతి భద్రాచలం లిటిల్ ఫ్లవర్ స్కూల్లోనూ అక్కడనుండి అంకంపాలెం గురుకుల కళాశాలలోని ఇంటర్మీడియట్ సిఇసి విభాగంలో పూర్తి చేయడం జరిగినది. తర్వాత డిగ్రీ కొరకు ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ రాసి బాలికల డిగ్రీ గురుకుల కళాశాలలో సీటు సాధించి డిగ్రీని పూర్తిచేయడం జరిగినది. ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సంకల్పంతో అధ్యాపకుల యొక్క సలహాలు సూచనలతో ఇక్కడ వరకు చేరుకోగలిగింది అని తల్లి పద్మ తెలియచేసింది.

# వైద్య ఆరోగ్య శాఖలో వివిధ క్యాడర్లలో పనిచేసే పదవీ విరమణ పొంది న పెన్షనర్లకు ఘన సన్మానం





భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు26/ అక్షరంన్యూస్ : సుబ్బరాజు స్వగృహములో దాదాపు 100 మంది వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన వారు ఈ గెట్ టుగెదర్ కార్యక్రమానికి హైదరాబాదు, ఖమ్మం, చర్ల, వెంకటాపురం, చింతూరు, మధిర తదితర సుదూర ప్రాంతాల నుండి పదవీ విరమణ చేసిన అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సమావేశం కు అధ్యక్షులుగా బి సుబ్బరాజు, డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, డాక్టర్ జయరాజు, డాక్టర్ ఆర్ నారాయణ, మరియు ముఖ్య అతిథులుగా భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, భద్రాచలం పెన్షనర్ల అధ్యక్షులుజి. భూషణరావు లను వేదికపైకి పాపయ్య ఆహ్వా నం పలికారు, బి రాజు, బన్సీలాల్, సర్వేశ్వరరావు, నాళం సత్యనారాయణ. టీ కోటేశ్వరరావు,అక్కయ్య, గురుమూర్తి తదితరులు వారికి పుష్పగుచ్ఛాలను అందజేసి వేదికపైకి ఆహ్వానించారు.

ముందుగా అధ్యక్షులు బి. సుబ్బరాజు మాట్లాడుతూ రిటైర్ అయ్యి ఎక్కడెక్కడో స్థిరపడి వారు జీవనం సాగిస్తున్నందున వీరందరిని ఒక దగ్గరకు చేర్చి వారి జీవనస్థితిగతులు మరియు వారు వివిధ పదవులలో పని చేసిన నాటి రోజులను మరియు వారి స్నేహ బంధాలను గుర్తు చేసుకుంటూ ఉంటే ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు

ఈ సమావేశం ఆద్యాంతం సిహెచ్ పాపయ్య నిర్వహించారు.ఈ సమావేశంలో డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, డాక్టర్ జయరాజు, డాక్టర్ ఆర్ నారాయణ, మరియు ముఖ్య అతిథులుగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు. భద్రాచలం పెన్షనర్ల సంఘం అధ్యక్షులు జిభూషణరావు లను మరియు 75 సంవత్సరాలు దాటిన వారిని శాలువలతో మేమంటోలు (జ్ఞాపికలు) పండ్లను వారికి ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. బన్సీలాల్, బి రాజు, టీ కోటేశ్వరరావు, పి రాజు, గురుమూర్తి. జీవి. సర్వేశ్వరరావు, విస్సా నాగభూషణ%శీ%, వి పీటర్, బాలా మణి, అనసూయ, వెంకట నరసమ్మ, సరోజినీ బాయమ్మ, రమా కుమారి, నాగమణి, ఎంఏ జానకమ్మ, రామరాజు, షరీఫ్, చంచల్రావు. ఎంఎన్ నేతాజీ, రోజా, కాంతమ్మ, మధిర నుండి కామేశ్వరరావు ,హుస్సేన్ , బిఆర్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు,

# ఐటిసి పిఎస్పీడీ భద్రాచలం మహిళా సమితి ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం /దుమ్ముగూడెం /ఆగష్టు 26 /అక్షరం న్యూస్ : దుమ్ముగూడెం మండలం రామారావు పేట పంచాయతీ ఒడ్డు గుంపు గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐటిసి పిఎస్పీడీ భద్రాచలం మహిళా సమితి ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం లో భద్రాచలం మహిళా సమితి సెక్రటరీ మాధవి పాల్గొన్నారు ఆమెతోపాటుగా మహిళా సమితి కోర్ కమిటీ కూడా పాల్గొని విద్యార్థులకు షూ పంపిణీ చేయటం జరిగింది దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ ఐటిసి %ఘ్రాణ% మహిళా సమితి తరపున గత 45 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేయటం జరుగుతుంది అని దానిలో భాగంగానే ఈరోజు ఇక్కడ విద్యార్థులకు షూ



నీడ్ అని తెలుసుకొని షూ పంపిణీ చేయటం కోసం ఇక్కడికి రావడం జరిగిందని విద్యార్థులందరికీ షూ పంపిణీ చేసి బిస్కట్ ప్యాకెట్లు,చాక్లెట్స్ ఇవ్వడం జరిగిందని ఎక్కడైనా పేద విద్యార్థులు ఉన్నచోట ఎటువంటి అవసరం ఉన్న మమ్మల్ని సంప్రదిస్తే అక్కడ ఉన్నటువంటి అవసరాలలో ఏదో ఒకటి తీర్చడానికి భద్రాచలం మహిళా సమితి ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జె జ్యోతి మరియు ఐటిసి పీ ఎస్ పీ డీ.మహిళా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 26(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా నూతన గ్రామపంచాయతీ భవనం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పూర్తిగా పరిశీలన చేశారు అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ బయమ్మపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామంలో మంచి మెరుగైన గ్రామపంచాయతీ భవనం నిర్మించుకోవడం దాన్ని నా చేతుల మీద ప్రారంభించడం ఇది ఒక శుభదినము అని. అన్నారు గ్రామాలలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మరియు ఇంకా ఎవరైనా ఇల్లు రాణి వారు ఉంటే వారికి కూడా ఇంద్రమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి గ్రామానికి లింక్ రోడ్లు వేయించుకోవడం జరుగుతా ఉందని ఇదంతా మీరు జరిగే అభివృద్ధి పనులను చూస్తూ ఉన్నారని రాబోయే ఎన్నికల్లో. ఎవరు కాంగ్రెస్ పార్టీ తరపునుండి పోటీలో ఉన్న వారందరినీ భారీ మెజార్టీతో గెలిపించాలని మీకు ఎలాంటి కష్టం వచ్చినా మీ విజ్జన్న ఉండదు అన్న సంగతి మర్చిపోవద్దని అన్నారు తప్పకుండా ప్రతి ఒక్కరికి తగిన న్యాయం జరిగే విధంగా నా వంతు కృషి చేస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్. ఆళ్ల సుమన్ రెడ్డి ఎంపీడీవో టీ తిరుపతి మాజీ సర్పంచులు పడాల రాజు ఆకుల మహేందర్ పిట్టల రవికుమార్. అంకం రమేష్ సామ శంకర్ తోపాటు నాయకులు బైరి రవి గౌడ్ ఆలయ ధర్మకర్తలు. కటుపూరు సమ్మిరెడ్డి శ్రీనివాస్ గోపు నారాయణరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్. తోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామాల అభివృదే. ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే విజయ రమణారావు





ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 26(అక్షరం న్యూస్) ఓదెల మండలం లోని అబిడి పల్లె బాయామ్మపల్లె గ్రామాలలో మంగళవారం అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీలు దాదాపు 48 లక్షల నిధులతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంతర్గత సిసి రోడ్లుతో సహా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయమని గ్రామాలు అభివృద్ధి చేయడమే మీ విజ్జన్న లక్ష్యం అని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ్డ మీ విజ్జన్న ఉన్నాడు అనుకోని నా దృష్టికి సమస్యను తీసుకురావాలని అది వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారుకాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వంప్రతి నిరుపేదకు కాంగ్రెస్ సర్కార్ తో మేలు జరుగుతుంది గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. గత పాలకులు పేద ప్రజలందరూ నడ్డి విరిచి వారు మాత్రం లాభాల్లో ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ తిరుపతి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి యువజన నాయకులు సిరిసిటీ రాహుల్ గౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచులు పడాల రాజు. ఆకుల మహేందర్ అంకం రమేష్. సామశంకర్ పిట్టల రవికుమార్ మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి ఆలయ కమిటీ ధర్మకర్తలు కట్కూరు సమ్మిరెడ్డి సీట్ల రాము బైరి రవి గౌడ్ సొప్పరి రాజయ్య తోపాటు , మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణం లో వినాయక నవరాత్రి , మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరుపుకోవాలి.

### జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ



కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 26/అక్షరం న్యూస్: శాంతియుత వాతావరణం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నాబీ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలు శాంతియుత వాతావరణంలో ప్రతి మతాన్ని గౌరవిస్తూ పండగలు జరుపుకోవాలని అన్నారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి మండపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండపంలో, ఊరేగింపు జరుగుతున్న సమయంలో డీజే సౌండ్ లను ఉపయోగించకూడదని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## 20 వేల రూపాయల విలువగల నిత్యవసర వస్తువులు ఐటిడిఎ పి ఓ బి రాహుల్ చేతుల మీదుగా కారుణ్య అనాధ ఆశ్రమంకు పంపిణీ

### మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం -ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్



/ఆగష్టు 26 /అక్షరం న్యూస్ : మంగళవారం నాడు తన చాంబర్లోమదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో గల కారుణ్య అనాథ ఆశ్రమంలోని పిల్లలకు 20వేల రూపాయల విలువగల నిత్యవసర వస్తువులను పిల్లలకు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రులు లేని పిల్లలను చేరదీసి ఆశ్రయం కల్పిస్తూ విద్యాబుద్ధులు నేర్పుతున్న ఆశ్రమ నిర్వాహకులను సునీల్ ను ఆయన అభినందించారు. అలాగే ఈ అనాధ పిల్లల కోసం 20,000 వేల రూపాయలు విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినందుకు ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అలాగే ఏజెన్సీలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కొప్పుల మురళి , ట్రస్ట్ నిర్వాహకులు నవీన్, వంశీ , సాయి కుమార్, బాబాజీ , సోలా ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


## నియోజకవర్గం నూతన ఉపాధ్యక్షుడిగా పరశురాములు



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 26(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని రూప్ నారాయణపేట గ్రామానికి చెందిన బినవే న పరశురాములను పెద్దపెల్లి జిల్లా నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాద గోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ హాజరై రూపు నారాయణపేట గ్రామానికి చెందిన బినవేణి పర్శరాములు ని కేటీఆర్ సేన నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా నియామకపత్రం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతు అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికప్పుడు నిలధిస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ తీరును ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లాలోని కేటీఆర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింపజేస్తామన్నారు. అనంతరం రవి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ కి రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ కి కృతజ్ఞతలు. అదేవిధంగా బిఆర్ఎస్ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేస్తూనే మరొక సారి కెసిఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగా కేటీఆర్ సేన పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి,కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్,కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్, బీనవేణి పరశు రాం,అంజన్ రెడ్డి,గడ్డం అజయ్,వినయ్ గౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారులి

## హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు...

- ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి.
- మండపాల నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు పాటించాలి.
- హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల. ప్రణవ్




కరీంనగర్/హుజురాబాద్ /ఆగస్టు 26/అక్షరం న్యూస్: హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు సుఖ, సంతోషాలతో, పాడిపంటలతో,ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండపాలు నిర్వహించే నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాన్ని జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం ఈ సారి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందజేస్తుందని తెలిపారు.

## మాజీ చైర్మన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 26(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ తాజా మాజీ ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నివాసంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గోపు నారాయణరెడ్డికి బర్త్డే కేక్ కట్ చేసి చాలుతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బైరి రవి గౌడ్ గుండేటి ఐలయ్య యాదవ్ శంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా 500 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ

### మట్టి గణపతిని పూజించండి - పర్యావరణాన్ని రక్షించండిట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 26 /అక్షరం న్యూస్ : వినాయక చవితి సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కృత్రిమ ,రంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి చెరువులలో, కాలువలలో నిమజ్జనం చేయడం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, తద్వారా జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని తెలిపారు.

%వీ%మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ విష రసాయనాలతో, కృత్రిమ రంగులతో చేయబడిన విగ్రహాలను కాకుండా మట్టి గణపతి లను పూజించడం వలన పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగస్వాములు అవ్వాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ 500 వందల మట్టి గణపతులను ఈరోజు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు , కాలువలు ,గోదారి జలాలు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన నీటి కాలుష్యం భూమి కాలుష్యం వాయు కాలుష్యం అయ్యి భవిష్యత్తులో జీవరాశుల మనుగడ , మనుషుల మనుగడకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్కొప్పుల మురళి నిర్వాహకులు బాబాజీ , సాయి కుమార్, వంశీ , నవీన్ , చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మదర్ తెరిసా జయంతి వేడుక



భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 26 /అక్షరం న్యూస్ : టిఎస్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు సెక్రటరీ గగ్గూరీ బాలకృష్ణ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతినీ పురస్కరించుకొని వారి చిత్రపటా నికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎక్కడో యుగోస్లేవియా దేశంలో జన్మించి, ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తూ భారతదేశానికి విచ్చేసి అనేకమంది కుష్టి రోగులకి విడత జనానికి సేవలందిస్తూ విశ్వమాతగా పేరు కీర్తించబడిన మదర్ తెరిసా సేవలు అనన్యమైన మని, యావత్తు ప్రపంచము విశ్వమాతగా నేడు కీర్తించటం ఆమె సేవకు తార్కాణం కొనియాడారు, ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంజిబాబు ప్రమోద్ రాజు తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలి..జమ్మికుంట పట్టణ సీఐ. ఎస్ రామకృష్ణ గౌడ్



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 26/అక్షర న్యూస్: జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాన్ని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలలో కమిటీ సభ్యులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండపాలు ఏర్పాటు చేసే ప్రాంతాలలో ప్రత్యేకంగా ఎలక్ట్రిషన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా డీజే సౌండ్స్ ఉపయోగించకుండా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్. వెంకట్ రెడ్డి, మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...

**జమ్మికుంట మున్సిపాలిటీ మేనేజర్ జి రాజిరెడ్డి**



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 26/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి విగ్రహాలను పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీసం, క్రోమియం, పాదరసం వంటి మూలకాలు భూమిలో చేరడం వల్ల మానవుడు తీసుకొనే ఆహారం తో మనిషిలోకి విష రసాయానాలు చేరుతున్నాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే విగ్రహలు నీటిలో కరగడానికి సంవత్సరాలు పడుతుందని అన్నారు. మట్టి తో తయారు చేసే విగ్రహాలు నీటిలో త్వరగా కరుగుతాయన్నారు. మట్టి గణపతులను వినియోగించే విధంగా ప్రజలు, ఆర్పీలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ , వాణి, ఈ ఈ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, ఆర్పి లతో పరిశు ద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# అబ్దుల్లా బాబా దర్గాలో ప్రత్యేక పూజలు చేసిన వేస్ట్ జోన్ డిసిపి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 26: జిల్లా కేంద్రంలోని

హజ్రత్ అబ్దుల్లా బాబాదర్గాలో జనగామ వేస్ట్ జోన్ డిసిపి రాజా మహేందర్ నాయక్, జనగామ ఎస్ హెచ్ఓ దామోదర్ రెడ్డిలు ఉర్సు ఉత్సవంలో పాల్గొని దర్గాను సందర్శించి చాదర్ సమర్పించారు సందర్భంగా ప్రత్యేక పూజ లు చేసి చాదర్ ను సమర్పించినారు ఈ కార్యక్రమంలో ముస్లింల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్, దర్గా ముతవల్లి సయ్యద్ హబీబ్ హుస్సేన్, సయ్యద్ జహంగీర్ హుస్సేన్, ఎండి ఫారూఖ్ ,ఎం డి యూసుఫ్ ,ఎండి ముస్తాఫ్ తదితరులు పాల్గొన్నారు అనంతరం వేస్ట్ జోన్ డిసిపి జనగామ రాజా మహేందర్ నాయక్, జనగామ ఎస్ హెచ్ ఓ దామోదర్ రెడ్డిలను దర్గా ముతవల్లి శాలువతో ఘనంగా సత్కరించారు

# ఈనాడు ఈటీవీ ఆధ్వర్యంలో పోటీలలో గెలుపొందిన విజేతలు



పెద్దపల్లి టౌన్ ఆగస్టు 26 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి జూనియర్ కళాశాల యందు ఈనాడు ఈటీవి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభాపాటవా పోటీలలో మొదటి సంవత్సరం ఇంటర్ రెండవ సంవత్సరం ఇంటర్ లలో 80 మంది విద్యార్థిని విద్యార్థులు "భారతదేశం ను అభివృద్ధి చేయటంలో నా పాత్ర" అనే అంశంలో పాల్గొన్నారు ఈ వ్యాసరచన పోటీలో పెద్ద పెల్లి జిల్లా కేంద్రానికి చెందిన సిఇసి రెండవ సంవత్సరం విద్యార్థిని వెన్నంపల్లి లక్ష్మీ ప్రియకు మొదటి ప్రతిభాపాటవా ర్యాంకు రెండవ ర్యాంకు ఎంపీసీ సెకండ్ ఇయర్ వందనకు, మూడవ ప్రతిభ పాటవా ర్యాంకు బైపిసి ఫస్టియర్ వైష్ణవి కి రావడం జరిగింది వీరు ముగ్గురిని గాయత్రి కళాశాల కరెస్పాండెంట్ అయిన అల్లంకి శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందాం అభినందించడం జరిగింది

# చిత్రనిర్మణరంగంలోకి జయం రవి

**రవిమోహన్ స్టూడియోస్ నిర్మాణ సంస్థకు శ్రీకారం**

ఒకవైపు మాజీ భార్య ఆర్తితో విడాకుల వివాదంతో వార్తల్లో నిలుస్తునే.. మరోవైపు తన కెరీర్‌లో కీలక ముందడుగు వేశాడు నటుడు జయం రవి (రవి మోహన్). తాజాగా ఈ నటుడు 'రవిమోహన్ స్టూడియోస్' పేరుతో సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించాడు. చెన్నైలో ఈ వేడుక ఘనంగా జరుగగా.. ఈ ఈవెంట్‌కి రవి తన ప్రేయాసి కెన్నిషాతో కలిసి వచ్చి ఘనంగా ప్రారంభించారు. ఇక ఈ వేడుకకు.. ముఖ్య అతిథులుగా కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, తమిళ హీరోలు కార్తీతో పాటు-, శివకార్తికేయన్ సూర్య, అథర్వ, జెనీలియా, రితేష్ దేశ్‌ముఖ్, దర్శకురాలు సుధా కొంగరతో పాటు- పలువురు స్టార్ సెలబ్రీటిలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రవి మోహన్ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మించబోయే తొలి రెండు సినిమాలను కూడా ప్రకటించారు. అందులో మొదటి సినిమాలో రవి మోహన్ హీరోగా కార్తీక్ యోగి దర్శకత్వంలో తెరకెక్కబోతుంది. సూర్య ఈ సినిమాలో కీలక పాత్ర పోషించనున్నాడు. ఇక రెండవ సినిమాలో హాస్య నటుడు యోగిబాబు లీడ్ లో రాబోతోంది. ఈ సినిమాను స్వయంగా రవి మోహన్ దర్శకత్వం వహించబోతున్నాడు.

# మానవత్వం చాటుకున్న యువ డాక్టర్ మనోజ్






కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 26/అక్షరం న్యూస్:

జమ్మికుంట పురపాలక పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన యువ డాక్టర్ పొనగంటి మనోజ్ తన మనవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే చిట్యాల మండలం నవాబుపేట గ్రామము మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన గడ్డం వంశీ (24) పెద్ద కోమటిపల్లి నుండి చిట్యాల వైపుకు వస్తుండగా బంగ్లా పల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు అంకుస్, సలీమా, బంగ్లా పల్లి కి వెళ్తుండగా నవాబుపేట గ్రామం మూలమలుపు వద్ద రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఇరువురికి గాయాలవగా చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ పొనగంటి మనోజ్ విధులు ముగించుకొని జమ్మికుంటకు వస్తుండగా, గాయాలైన క్షతగాస్తులను చూసి వెంటనే నవాబ్ పేట గ్రామానికి చెందిన కాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి తన కారులో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు అవడంతో ఎంజీఎం ఆస్పత్రికి తన కారులో తీసుకెళ్లి మనోజ్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. విషయం తెలుసుకున్న చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ మనోజ్ ను అభినందించారు.

# యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి

క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పు లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.




# వెంకటేశ్‌తో మరో సినిమాకు వివి వినాయక్ యత్నం

టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ – త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపు తున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.



# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్

అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నామ్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు భీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

# మిరాయ్ సినిమా మరో వారం వాయిదా




హనుమాన్ సినిమాతో ప్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.

# టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు బంపర్ ఆఫర్

**ఆసియా కప్ మ్యాచ్‌లకు 'ఫ్రీ ఎంట్రీ'**

టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 హాకీ ఆసియా కప్ టోర్నమెంట్?కు ఉచితంగా పాసులు పొందే అవకాశం దక్కనుంది. ఈ ప్రతిష్ఠాత్మకమైన టోర్నీకి ఈసారి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఆగస్టు 29న ప్రారంంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 7న ఫైనల్ మ్యాచ్?తో ముగుస్తుంది. ఈ మ్యాచ్?లన్నీ బిహార్ వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టోర్నీకి అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించాలని హాకీ ఇండియా నిర్ణయించింది. బిహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో ఆసియా కప్? మ్యాచ్?లు జరుగుతాయి. దేశంలో హాకీకి మరింత ప్రాధాన్యం కల్పించాలన్న ఉద్దేశంతో హాకీ ఇండియా ఫ్రీ ఎంట్రీ కల్పించనుంది. ఈ మేరకు అభిమానులు వెబ్‌సైట్ ద్వారా ఆసియా మ్యాచ్‌లకు ఉచిత పాసులు పొందవచ్చని హాకీ ఇండియా పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాసెస్ ముగిసిన తర్వాత, ఎంట్రీ లభించిన అభిమానులకు వర్చువల్ టికెట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. అభిమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రక్రియను అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. పురుషుల ఆసియా కప్ టోర్నీని రాజ్‌గిర్‌లో నిర్వహించడం భారత హాకీకి ఒక చరిత్రాత్మకం అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తుర్కీ అన్నారు. అలాగే ప్రతి అభిమాని ఈ జర్నీలో భాగం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

# లేడీ పోలీస్ ఆఫీసర్‌కి ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్

జైపూర్ క్రీడాకారులు క్రీడా పోటీలలో నిరంతరం బంగారు పతకాలు సాధిస్తున్నారు. జైపూర్‌కు చెందిన కచ్నార్ చౌదరి రీసెంట్‌గా చెన్నైలో జరుగుతున్న సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో 15.75 మీటర్ల దూరంతో షాట్‌పుట్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. అంతకుమందు ఆమె రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం గెలుచుకుంది. సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ఆట మరింత మెరుగుపడింది. అయితే, ఆమె ఇంకా తన అత్యుత్తమ ప్రతిభను సాధించలేకపోయింది.ఇది ఆమెను ఒలింపిక్స్ రేసులో ఉంచుతుంది. కాచ్నార్ కాకుండా రాజస్థాన్‌కు చెందిన నలుగురు క్రీడాకారులు సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో టాప్-10లో చోటు దక్కించుకున్నారు.అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీస్ క్రీడలలో, కచ్నార్ చౌదరి షాట్‌పుట్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం , డిస్కస్ త్రోలో రజత పతకాన్ని గెలుచుకున్నారు. రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో కచ్నార్ 18.41 మీటర్ల జాతీయ రికార్డు కంటే కేవలం 3.5 మీటర్ల వెనుకబడి బంగారు పతకాన్ని కూడా గెలుచుకుంది. కచ్నార్ వరుసగా రెండుసార్లు ప్రపంచ పోలీస్ క్రీడలలో పతకాలు సాధించింది. ప్రపంచ పోలీస్ క్రీడల్లో 70 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. దీనితో పాటు అమెరికాలోని అలబామాలోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన ప్రపంచ పోలీస్ , ఫైర్ గేమ్స్‌లో కచ్నార్ చౌదరి బంగారు పతకం గెలుచుకున్నారు.కచ్నార్ చౌదరి తన షాట్‌పుట్ ఆటను 9 సంవత్సరాల క్రితం ప్రారంభించారు, అప్పటి నుండి ఆమె అనేక పోటీలలో బంగారు , వెండి పతకాలను గెలుచుకుంది. కచ్నార్ చౌదరి తండ్రి పరేష్ చౌదరి కూడా షాట్‌పుట్ , డిస్కస్ త్రోయర్. చెన్నైలో జరిగిన సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో సీనియర్ విభాగంలో కచ్నార్ చౌదరికి ఇది మొదటి బంగారు



పతకం.ఈ పోటీలో ఆమె తన రెండవ ప్రయత్నంలో 15.41 మీటర్లు నాల్గవ ప్రయత్నంలో 15.75 మీటర్ల దూరం ప్రయాణించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె ముంబైలోని రిలయన్స్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో ప్రాక్టీస్ చేస్తోంది.కచ్నార్ చౌదరికి 19 సంవత్సరాల వయసులో రైల్వేస్‌లో ఉద్యోగం వచ్చింది. దీని తర్వాత ఆమె రాజస్థాన్ పోలీస్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె రాజస్థాన్ పోలీస్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. భారతదేశంలో వివిధ దేశాలలో జరిగిన పోలీస్ గేమ్స్ వంటి అనేక పోటీలలో ఆమె అనేక పతకాలు గెలుచుకుంది. కచ్నార్ చౌదరి ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కూడా బంగారు పతకం గెలుచుకున్నారు. వివిధ పోటీలలో నిరంతరం పతకాలు సాధించడం ద్వారా, కచ్నార్ రాజస్థాన్ పోలీస్ పేరును ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిస్తోంది. ఆమెను అనేకసార్లు సత్కరించారు. క్రీడలతో పాటు, కచ్నార్ చౌదరి చదువులో కూడా టాపర్‌గా నిలిచింది. ఆమె 12వ తరగతిలో 90% మార్కులు సాధించి బిఎ, ఎంఎ (ఇంగ్లీష్)లో ఫస్ట్ డివిజన్ సాధించింది. ప్రస్తుతం కచ్నార్ ఎల్ఎల్‌బి చదువుతోంది. క్రీడలను చదువుతో సమతుల్యం చేసుకోవడం చాలా కష్టమని కచ్నార్ చౌదరి అంటున్నారు. క్రీడలు , చదువు రెండింటిలోనూ విజయం సాధించాలంటే నిరంతరం కష్టపడి పనిచేయాలి. 1999 మే 17న చురు జిల్లాలోని సుజన్‌గఢ్ పట్టణంలో జన్మించారు. కచ్నార్ చౌదరి తల్లి అనితా సింగ్ తండ్రి పరేష్ చౌదరి రాజస్థాన్ విద్యా శాఖలో పనిచేస్తున్నారు. కచ్నార్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.76 లక్షల మంది, యూట్యూబ్‌లో 1 లక్ష మంది. ఫేస్‌బుక్‌లో 3.09 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. తన తొలి అంతర్జాతీయ క్రీడను 19 సంవత్సరాల వయసులో ఆడింది, అక్కడ ఆమె రాజస్థాన్ నుండి షాట్ పుట్‌లో అతి పిన్న వయస్కురాలైన అథ్లెట్. కచ్నర్ తన షాట్ పుట్ ఆట కోసం వివిధ ప్రదేశాలలో శిక్షణ పొందింది. ఆమె జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోచ్ వీరేంద్ర పూనియాతో కలిసి చాలా కాలం పాటు ప్రాక్టీస్ చేసింది. కచ్నర్ చౌదరి ఇప్పటివరకు 2024లో ఇంటర్-స్టేట్ నేషనల్‌లో షాట్‌పుట్‌లో 16.76 మీటర్లు చేసింది, ఇది ఆమె వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన. 18 సంవత్సరాల వయస్సు నుండి, కచ్నర్ చౌదరి అనేక టోర్నమెంట్లలో బంగారు పతకాలు గెలుచుకుంది. ఆమె ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు , ఓపెన్ నేషనల్ గేమ్స్‌లో బంగారు , వెండి పతకాలు గెలుచుకుంది. 2016లో జరిగిన జూనియర్ నేషనల్ యూత్ నేషనల్‌లో కచ్నర్ బంగారు పతకాలు గెలుచుకుంది.2018లో గౌహతిలో జరిగిన జాతీయ అంతర్-రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలుచుకుంది. ఆమె 2019లో దక్షిణాసియా క్రీడలలో కాంస్య పతకాన్ని, 32వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇది కాకుండా, కచ్నార్ అనేక ఓపెన్ టోర్నమెంట్లలో బంగారు , వెండి పతకాలను గెలుచుకున్నాడు.

# ఆసియా కప్ కోసం జాబితా ప్రకటించిన 6 దేశాల జట్లు

సియా కప్ టోర్నీ ప్రారంభం కావడానికి ఇంకా 2 వారాల సమయం మాత్రమే ఉంది. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో మొత్తం 8 ఆసియా జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్తాన్ గ్రూప్ ఏలో ఉన్నాయి. దాయాది జట్లు ఇప్పటికే తమ జట్లను ప్రకటించాయి. 2 గ్రూపుల్లోని 3-3 జట్లు తమ జట్లను ప్రకటించాయి, మరో 2 జట్లు ఆటగాళ్ల జాబితా విడుదల చేయాల్సి ఉంది. అయితే 6 జట్లలోని ఆటగాళ్ల వివరాలు ఇవి. ఆసియా కప్ 2025లో భాగంగా సెప్టెంబర్ 9 నుంచి 19 వరకు గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 8 జట్ల మధ్య 12 లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని అన్ని జట్లతో ఒక్క మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత 2 గ్రూపుల నుంచి టాప్ 2 జట్లు సూపర్ ఫోర్‌కు చేరుకుంటాయి. మిగిలిన 4 జట్లు ఇంటిదారి పడతాయి. గ్రూప్ %ూా , దీ% ల నుండి మూడేసి జట్లు తమ ఆటగాళ్లను ప్రకటించాయి.

**గ్రూప్ ఏ జట్ల వివరాలు:**

భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, సంజూ శాంసన్ జితేశ్ శర్మ, అక్షర్ పటేల్, రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్.

పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అలీ ఆగా (కెప్టెన్), ఫహీమ్ అష్రఫ్, అబ్రార్ అహ్మద్, ఫఖర్ జమాన్, హారిస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం జూనియర్, సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్.

ఒమన్ జట్టు: జతిందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మిర్జా, సుఫ్యాన్ యూసుఫ్, ఆశిష్ ఒడెడేరా, వినాయక్ శుక్లా, ఆమిర్ కలీమ్, మహ్మద్ నదీమ్, సుఫియాన్ మహమూద్, ఆర్యన్ బిష్త్, హస్నైన్ అలీ షా, ఫైసల్ షా, మహ్మద్ ఇమ్రాన్, కరణ్ సోనవాలే, జిక్రియా ఇస్లాం, నదీమ్ ఖాన్, షకీల్ అహ్మద్, సమయ్ శ్రీవాస్తవ.




**గ్రూప్ బీ జట్ల వివరాలు:**

అఫ్ఘనిస్తాన్ జట్టు: రషీద్ ఖాన్ (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, రెహ్మనుల్లా గుర్బాజ్, దర్విష్ రసూలి, సెడిఖుల్లా అటల్, కరీమ్ జనత్, మహ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, అల్లాహ్ గజన్‌ఫర్, నూర్ అహ్మద్, ఫరీద్ మాలిక్, ముజీబ్ ఉర్ రెహ్మన్, నవీన్-ఉల్-హక్, ఫజల్‌హక్ ఫరూఖీ.

బంగ్లాదేశ్ జట్టు: లిటన్ దాస్ (కెప్టెన్), తంజీద్ హసన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జేకర్ అలీ అనిక్, పర్వేజ్ హుస్సేన్ ఇమోన్, షమీమ్ హుస్సేన్, ఖాజీ నూరుల్ హసన్ సోహన్, రిషద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మన్, మెహెదీ హసన్, తంజీమ్ హసన్ సాకిబ్, షోరుఫుల్ ఇస్లాం, సైఫ్ ఉద్దీన్, తస్కిన్ అహ్మద్.

హాంగ్‌కాంగ్ జట్టు: యాసిమ్ ముర్తజా (కెప్టెన్), బాబర్ హయాత్, నసరుల్లా రాణా, మార్టిన్ కోయెట్జీ, అన్షుమాన్ రాథ్, జీషన్ అలీ, నిజాకత్ ఖాన్ మహ్మద్, కల్హన్ మార్క్ చల్లా, ఆయుష్ ఆశిష్ శుక్లా, మహ్మద్ ఎజాజ్ ఖాన్, ఆదిల్ మహమూద్, హరూన్ మహ్మద్ అర్షద్, అలీ హసన్, షాహిద్ వాసిఫ్, అతిక్ ఉల్ రెహ్మన్ ఇక్బాల్, కించిత్ షా, గజన్‌ఫర్ మహ్మద్, మహ్మద్ వహీద్, అనాస్ ఖాన్, ఎహ్సాన్ ఖాన్.



# గణపతి సర్వశక్తులకు అధిపతి

**అందుకే ఆయనకు తొలిపూజ**

కాణిపాకం,ఆగస్ట్26: గణపతి సర్వవిద్యాధి దేవతగా, వేదకాలం నుండి ఆరాధనలందుకుంటున్న దైవం, వేదాలలో స్తుతించబడి, గణాలకు అధిపతియై, శబ్దాలకు రాజుగా, ప్రణవ స్వరూపుడై శబ్దబ్రహ్మగా జ్ఞానానికి ప్రతీకగా నిలిచాడు.సృష్టి ఆదిలో దేవతా గణాల ప్రారంభం కంటే ముందే గణనాథునితో సృష్టి ప్రారంభించినట్లు వినాయక పురాణం తదితర పురాణాలు మనకి సూచిస్తున్నాయి. సృష్టి ప్రారంభానికి ముందు ఒకప్పుడు అమ్మవారు రాక్షసులతో యుద్ధం చేస్తున్నది. ఇంకా మనుషులే పుట్టకముందు అన్నమాట. అమ్మవారు పరమేశ్వరుణ్ణి తలచుకొన్నది. ఆయన అక్కడ ఉన్నారు. వారి చూపులు కలిసినవి. ఆ చూపుల కలయికకి విఘ్నేశ్వరుడు పుట్టాడు. అంతటి పూర్వుడాయన. ఆయన పేరు మహాగణపతి. ఆ మహాగణపతి అవతారాలనే ఇప్పుడు మనం ప్రతి కల్పంలోనూ పూజిస్తున్నాం. సమస్త మంత్రాలలోను శక్తికి కారణాలైన బీజాక్షరాలన్నింటిలోకి ముందుగా ఉచ్చరించేదే 'ఓంకారం' అందుచేత ఈ గణపతిని ఓంకార స్వరూపుడిగా వర్ణించారు. విఘ్ననిర్మూలనకై అవతరించి మంగళ స్వరూపుడై సకల మానవాళికి ఆరాధ్యమూర్తియై నిలిచాడు. మహాశక్తి అయిన పార్వతీదేవికి 'ద్వారపాలకుడుగా'గణపతిని పెట్టినట్టు మన పురాణగాథ, దీనిలో అంతరార్థం ఏమిటంటే? మూలాధారంలో కుండలినీశక్తి యోగనిద్రలో ఉంటుంది అని, ఈ కుండలిని శక్తియే మహాశక్తి .అ మూలాధారంలో కుండలిని శక్తిని మేల్కొలపడానికి ప్రవేశించే ద్వారం వద్దనే గణపతి కావలిగా ఉన్నాడు. అంటే గణపతి బీజాక్షరంతో మూలాధారాన్ని చైతన్యవంతం చేస్తే శక్తిని మేల్కొల్పటం సాధ్యపడు తుంది. భక్తులకు సకల శుభాలను చేకూర్చే వినాయకుడు తాను భక్తుల పాలిట కల్పతరువు అని సూచించకనే సూచిస్తూ ఉంటాడు! ఆయన భంగిమలను కాస్త గమనిస్తే అవుననే అనిపిస్తుంది. చాలా ప్రతిమలలో వినాయకుడు తన ఎడమ కాలుని ముడుచుకుని, కుడిపాదాన్ని కిందకి ఉంచి కనిపిస్తాడు. దీనినే యోగ శాస్త్రంలో లలితాసనం అంటారు. సాక్షాత్తూ జ్ఞానానికి ప్రతిబింబమైన లలితాదేవి కూడా ఈ ఆసనంలోనే కనిపిస్తుంది. భారతీయ ప్రతిమలలో ఇది కాస్త అరుదైనప్పటికీ, బౌద్ధానికి సంబంధించిన ఎన్నో శిల్పాలు ఈ ఆసనాన్ని సూచిస్తుంటాయి. ఒక పక్క ప్రశాంతంగా ఉంటూనే అవసరమైనప్పుడు ఎలాంటి కార్యాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే తత్వానికి ఈ ఆసనాన్ని ప్రతీకగా భావిస్తారు. కర్మయోగులకు ఈ రెండూ అవసరమే కదా! ఒక పక్క జీవితంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎదుర్కొంటూనే, మనసుని స్థిరంగా నిలుపుకోగలడమే మానవులకి నిజమైన సవాలు. తాను అలాంటి స్థితిలో ఉన్నానని గణేశుడు చెప్పకనే చెబుతున్నాడు. తనను కొలిచే భక్తుల విఘ్నాలను తొలగించి వారిని కూడా పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నాడు. అందుకనే భక్తులు ఎక్కువగా లలితాసనంలో ఉన్న వినాయకునికే పూజలు చేస్తుంటారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609